www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం 26 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 89 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## పైలట్ శిక్షణ వ్యాపారంలోకి అదానీ గ్రూప్


దేశీయ బిలియనీర్ గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే విమానయాన రంగంలో ఉన్న సంస్థ త్వరలో ఏవియేషన్-శిక్షణ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. దీనికోసం అదానీ గ్రూప్ ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్(ఎఫ్ఎస్టీసీ)ను కొనుగోలు చేసేందుకు ముందస్తు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2012లో ఏర్పాటైన ఎఫ్ఎస్టీసీ గురుగ్రామ్, హైదరాబాద్, ముంబైలలో ఉన్న నాలుగు సిమ్యులేటర్ కేంద్రాలతో పాటు హర్యానా, సూరత్, సోలాపూర్‌లలో నాలుగు విమాన శిక్షణ అకాడమీలను నిర్వహిస్తోంది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ (ఏడీఎస్టీ), ఫ్లైమ్ ఏరో మధ్య 50:50 జాయింట్ వెంచర్ అయిన హొరిజన్ ఏరో సొల్యూషన్స్ ద్వారా ఈ కొనుగోలు ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నారు.



## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు
- శీతాకాల సమావేశాల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి
- ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది
- త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం

# మోగిన నగారా




**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల**

- మూడు విడతల్లో తెలంగాణ పంచాయతీ ఎన్నికలు
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
- నేటి నుంచి అమల్లోకి ఎన్నికల నియమావళి
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అబ్జర్వర్లు, ఎలక్షన్ అబ్జర్వర్లనునియమించాం
- 31 జిల్లాల్లో మూడు విడతల్లో ఎన్నికలు
- కోటి 66 లక్షలకుపైగా ఓటర్లు



హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సాయంత్రం మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం - మిగతా3లో



## నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా

- బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని
- బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పా
- 'అక్రమ బంగ్లాదేశీయులను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎందుకు నిర్వహిస్తున్నారు
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# జీహెచ్ఎంసీలో లోకల్‌బాడీలు

**జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు విలీనం.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు**



- విద్యుత్ ఉత్పాదన పెంచేందుకు 3 వేల మెగావాట్ల కోసం టెండర్లకు ఆహ్వానం
- హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్‌కు ఆమోదం
- విద్యుత్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా ప్రణాళిక అమలు
- మహా నగరాన్ని 3 విభాగాలు విభజించి అండర్ గ్రౌండ్ పనులు

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ శివారులో ఉన్న మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అలాగే.. అలాగే విద్యుత్ రంగం ప్రధానంగా ఈ భేటీ జరిగినట్లు మంత్రులు వెల్లడించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాటలాడుతూ.. ఆదిభట్ల, పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి.. ఇలా అర్బన్ లోకల్‌బాడీలను జీహెచ్ఎంసీలో విలీనానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ఈ 27 మున్సిపాలిటీలు ,కార్పోరేషన్ లను జీహెఎంసీ లో - మిగతా3లో

## భారతీయ నాగరికతకు ఈ జెండా పునర్జీవం

- కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుంది
- సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నం
- వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్ధాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుంది.




## మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదు



- సర్పంచ్ ఎన్నికలు.. బంపరాఫర్ ప్రకటించిన బండి సంజయ్!
- తమ పార్టీ బలపరిచే అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులిస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు
- నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే
- ఎన్నికలు జరిగేది కూడా కేంద్ర నిధుల కోసమే.

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు



- తాజాగా 28 మంది సరెండర్
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- 'పున మర్గం' కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయి



## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు

- ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారు
- ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నాం
- ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్

రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను

# క్రాస్ చేయాలని అనుకుంటున్నాడు



- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయి

హైదరాబాద్

రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని - మిగతా3లో

# మణుగూరు డిపో నష్టాలకు కారణం ఎవరు




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో 4వ రోజు కి చేరిన రిలే నిరాహారదీక్షలు. మణుగూరు డిపోలో జరుగుతున్న ప్రధాన సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లే వినతిపత్రం 23-11-2025 న డిపో మేనేజర్ కి సమర్పించారు. మణుగూరుగోదావరిఖని సర్వీస్‌ను మళ్లీ కండక్టర్‌తో నడిచే ఎక్స్ప్రెస్ సర్వీస్‌గా పునరుద్ధరించడం అవసరం. 2o2 ఎక్స్ప్రెస్ సర్వీస్ గతంలో 100% పైగా ఓ.ఆర్. సాధించి డిపోకు లాభాలు తెచ్చేది. సూపర్ లగ్జరీ రూపంలో సింగిల్ డ్రైవర్‌తో నడుపుతున్న తర్వాత ఓ.ఆర్./ఇ.పి.కే. 30 లోపకు పడిపోయి సర్వీస్ తీవ్ర నష్టాల్లో ఉంది. సింగిల్ డ్రైవర్ సర్వీసులు ప్రమాదాలకు అవకాశం పెంచుతాయి. మహాలక్ష్మి పథకం అమలు వల్ల డ్రైవర్‌లు, కండక్టర్లు తీవ్ర శారీరక మరియు మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కేఎంపీయల్, ఇపికే పేరుతో అధికారులు పెట్టే ఒత్తిడి రోజువారీ వేధింపులుగా మారింది. దూరప్రాంత రాత్రి సర్వీసులకు సరైన విశ్రాంతి గదులు లేవు.రాత్రి విశ్రాంతి లేక సిబ్బంది శారీరకంగా క్షీణిస్తున్నారు. వెంటనే యోగ్యమైన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. డిపో రెస్ట్ రూమ్ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. చుట్టూ మూసివేత, వెలుతురు లేకపోవడం, దోమల బాధ, పాడైన బెడ్లు, పనిచేయని ఫ్యాన్లు సిబ్బందిని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. వెంటనే మరమ్మతులు చేసి వాడుకకు అనువుగా మార్చాలి. ఏడిసి లపై పని భారం అసమానంగా పెరిగింది. బాధ్యతలను సమానంగా పంచి ఒత్తిడిని తగ్గించాలి. మెకానిక్‌లకు సరైన టూల్స్, మెటీరియల్ అందకపోవడం వల్ల వాహనాల రిపేర్ ఆలస్యమవుతోంది. అవసరమైన టూల్స్, స్పేర్‌లు తక్షణం అందించాలి. మహిళా కండక్టర్లకు అవసరమైన ప్రత్యేక సెలవులు ఇవ్వడం లేదు. వారికి గౌరవప్రదంగా, సమయానుకూలంగా సెలవులు ఇవ్వాలి. చాట్ బుకింగ్ ఎడిసి కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారు గతంలో డిఎం కి తెలియజేయగా కొత్త ఏడీసీలు వచ్చిన తర్వాత మారుస్తా అని చెప్పి ఇప్పటివరకు మారలేదు కార్మికులు చాలా వేధింపులకు గురవుతున్నారు ఆ ఏడిసిని చాటు బుకింగ్ దగ్గర నుంచి మార్చగలరు. 24వ తారీఖు డిఎం చర్చలు పిలిచి కూడా చర్చలు విఫలం చేశారు. తన పరిధిలో ఉన్న సమస్యలు కూడా పరిష్కరించే ధోరణిలో డిఎం లేరు. దాని కారణంగానే నిరాహార దీక్షలు ముందు కొనసాగుతా ఉన్నాయి. జేఏసీ ప్రతినిధులు కే.వి. రామరావు ఎస్డబ్ల్యూయఫ్(సీఐటీయూ) రీజనల్ సహాయ కార్యదర్శి ఎస్.ఆర్.బాబు, పి.ఎస్.రాములు, ఆర్.ఆర్. బాబు, ఏ.జయరాజు, ఇ.ఎస్.వాసు, టి.రమేష్, పి శేఖర్, టి.నరేందర్, పి. అచ్చు రావు, కే.ఎస్.కుమార్, ఆర్.సిద్దులు, తదితరులు తెలిపారు ఈ సమస్యలు సిబ్బంది భద్రత, ఆరోగ్యం, ప్రయాణికుల సేవా ప్రమాణాలపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని, యాజమాన్యం వెంటనే చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆర్టీసీ జేఏసీ మణుగూరు డిపో తెలిపారు.

## మొక్కజొన్న రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్లు తీసుకోవాలి:

మండల వ్యవసాయ అధికారి నరసింహారావు



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్ మండలంలో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి కింద సాగు చేసే ప్రతి రైతు అగ్రిమెంట్ తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు సూచించారు. రైతుల ప్రయోజనాల రక్షణలో అగ్రిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని, పంట నష్టాల వంటి సమస్యలు వచ్చినపుడు చట్టపరమైన రక్షణ పొందేందుకు ఇవి అత్యంత అవసరమని వివరించారు.రైతులు నవంబర్ 30లోపు మొక్కజొన్న విత్తనాలు వేసుకోవాలని సూచించారు. ఏ రకమైన విత్తనాలను కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని, స్థానికంగా గుర్తింపు ఉన్న డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బయటి ప్రాంతాల నుండి వచ్చి నమ్మశక్యం లేని విధంగా విత్తనాలు విక్రయించే వ్యక్తులపై నమ్మకం పెట్టుకోవద్దని హెచ్చరించారు. సందేహాలు లేదా అదనపు సమాచారం కోసం వ్యవసాయ శాఖ అధికారులను ప్రత్యక్షంగా సంప్రదించాల్సిందిగా రైతులకు నరసింహారావు సూచించారు. సరైన సమాచారంతో ముందస్తు చర్యలు తీసుకుంటే నకిలీ విత్తనాల వల్ల జరిగే నష్టాలనుండి రైతులు పూర్తిగా దూరంగా ఉండగలరని తెలిపారు.రైతులు ప్రభుత్వ వ్యవసాయ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి, అగ్రిమెంట్లు తీసుకోవడం, డీలర్ల వివరాలు చెక్ చేయడం వంటి జాగ్రత్తలు పాటించి సురక్షితంగా పంట సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు కోరారు.

## డాక్టర్ శెట్టిపల్లి దాతృత్వంతో బొడ్రాయి బజారుకు మహర్దశ.

డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరావు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

రూ లక్ష రూపాయలు ఖర్చుతో బాగుపడ్డ రోడ్డు



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, తన చదువుకున్న గ్రామంలో ఎంతో కొంత సేవ చేయాలని తపనతో, ఏన్కూరు గ్రామస్తులు బొడ్రాయి బజార్ నుండి మార్కెట్ వరకు వెళ్లే రహదారి ముళ్ళ కంప తో నిండి ఉండటంతో, ఆ రహదారిన గ్రామస్తులు వెళ్లాలంటే వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. సుమారు 30 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డు ముళ్ళకంప కమ్ముకొని ఉండటంతో మనిషి నడిచే పరిస్థితి లేకుండా ఉండటంతో, గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ఏన్కూరు మండలం కేసు పల్లి గ్రామంలో పుట్టి పెరిగి ఖమ్మంలో వైద్య వృత్తిలో స్థిరపడిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యుడు శెట్టిపల్లి నాగేశ్వరరావు చొరవతో ఈ రోడ్డుకు మహర్దశ కలిగిందని గ్రామస్తుల హర్షం వ్యక్తం చేశారు. బొడ్రాయి బజార్ నుండి బ్రహ్మంగారి గుడి, మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు బాగుపడటంతో గ్రామస్తులు వాహనాల పైన కూడా వెళ్లే అవకాశం కలిగింది. సుమారు లక్ష రూపాయలు ఖర్చుతో డాక్టర్ నాగేశ్వరరావు తన తల్లిదండ్రులైన శెట్టిపల్లి నారాయణ బసవమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో రోడ్డు బాగు చేయడంతో , ఆ వైపున వెళ్లే రైతులు సైతం తమ పొలాలకు వెళ్లి అవకాశం కలిగింది. ప్రభుత్వం ఆ రోడ్డు సిసి రోడ్డు గా మారిస్తే మరింత సులభతరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై మల్లన్న ఘాటైన నిరసన



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం జిల్లా కేంద్రంలో ఈరోజు ఎన్నికల కమిషన్ విడుదల చేసిన స్థానిక సంస్థల నోటిఫికేషన్‌కు నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం మీడియాతో మాట్లాడిన మల్లన్న కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇప్పుడు బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమవుతోంది. ఇది ప్రభుత్వ అసమర్థత మరియు బీసీ వర్గాలపై విశ్వాస ఘాతం అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. బీసీలు రాజకీయంగా ఏకమవుతున్నారని 2028లో అగ్రకులాల వారి రాజకీయ సమాధి కడతాం అని కూడా మల్లన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉపాధ్యక్షులు ఓదెలు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజని కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, జిల్లా అధ్యక్షులు మౌనిక యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశాలు మొత్తం 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలని భావించిన కేంద్రం.. నవంబర్ 30న అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగే ఈ భేటీలో.. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది. అయితే త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని పార్ల మెంట్‌లో బలంగా లేవనెత్తి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

## ఉమ్మడి వరంగల్ జిల్లా బిఎస్పీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం



**సామాన్యుడి అస్త్రం జనగామ** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పీ బలపరిచిన గెలిపించంది బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ జనగామ జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ పాల్గొన్నారు. జనగామ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి అక్కడ నుండి ర్యాలీగా సభ స్థలికి వెళ్లడం జరిగింది.అనంతరం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ మాట్లాడుతూ ఓటు ఏనుగుకు అధికారం బహుజనులకు,మహనీయుల త్యాగాన్ని పోరాటాన్ని, ఏనుగు గుర్తును మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగంతో ఇచ్చిన ఓటు హక్కును బహుజన సమాజం వద్దకి కార్యకర్తలే అర్థమయ్యేటట్టు చెప్పాలని, సి3 ఫార్ములాని నాయకులను ఉద్దేశించి చెప్పారు,బహుజన్ సమాజ్ పార్టీకి బలమైన ఓట్ బ్యాంక్ గ్రామాల నుండే అని స్థానిక ఎలక్షన్లలో వార్డు మెంబర్ నుండి సర్పంచ్ తర్వాత ఎంపీటీసీ,జడ్పిటిసి లను పోటీలో ఉంచాలని, నాయకులకు గ్రామాలకు తరలి వెళ్ళండి అని పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను వార్డు మెంబర్లుగా సర్పంచులుగా గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని స్థానిక ఎలక్షన్లో బలాన్ని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ లు,అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంచార్జ్ లు, అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ .....



**అస్త్రం, చందానగర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నూతనంగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి , ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా ఎక్సైజ్ శాఖను మరింత బలోపేతం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్‌తో పాటు అవసరమైన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను కూడా ప్రభుత్వం స్థాపిస్తోందని పేర్కొన్నారు.ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం, భద్రత ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.డ్రగ్స్‌ను పూర్తిగా అరికట్టే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి శ్రేయస్సు కోసం ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు

తాము నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ లోని ఆనంద్‌పూర్ సాహిబ్ లో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారని, ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదని చెప్పారు. తాము గురు మహరాజ్ సాహిబ్ మార్గంలో నడుస్తున్నామని, తప్పుచేసి ఉంటే ఆయన తమను శిక్షిస్తారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చింది డబ్బు సంపాదించడం కోసం కాదని, మంచి పేరు సంపాదించడం కోసమని కేజ్రీవాల్ అన్నారు. తాము పెద్దపెద్ద బంగ్లాలు నిర్మించుకోవడం కోసం రాలేదని, గురు మహరాజ్ ఆశీర్వాదాల కోసం వచ్చామని తెలిపారు.


## కమ్యూనిస్టుల పోరాటలతో ప్రజల సమస్యలు పరిష్కారం



**సామాన్యుడి అస్త్రం జనగామ** కమ్యూనిస్టులతో గ్రామాల అభివృద్ధి చిల్పూర్ మండలంలోని 8 గ్రామ లలో ఆల్ రిజర్వ్ డ్ స్థానలలో కాంగ్రెస్ పార్టీ 4 బీసీ లకు కేటాయించాలి చిల్పూర్ మండలలోని కృష్ణాజిగూడెం సిపిఎం పార్టీ గ్రామ కమీటి గ్రామ కార్యదర్శి పోలు సంపత్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యతిథిగా చిల్పూర్ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఆర్థిక సమానత్వం కావాలంటే కమ్యూనిస్టులు తోనే సాధ్యమని త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారన్నారు. ప్రపంచంలో ఉన్న పెట్టుబడిదారీ దేశాల ద్వారా ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకు క్షీణించి పోతుందని అన్నారు. ఈ ఆర్థిక మాధ్యం నుండి దేశాలు బాగు పడాలంటే కమ్యూనిజం సోషలిజమే అసలైన మార్గమని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోకపోగా , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకత పాలన తో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ముందుకు రావడం లేదన్నారు విద్య, వైద్యం ,ఉపాధి పేద ప్రజల ఇంటి స్థలాలు ఇళ్ల పట్టాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చుటలో నిర్లక్ష్య వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రయోజనం కొరకు మండలలో సిపిఎం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు పెద్దపిట వేస్తున్నామంటూ మండలంలో 17 గ్రామాలలో రెండు గ్రామాలు మాత్రమే బీసీ లకు కేటాయించిన పరిస్థితి 8 గ్రామపంచాయతీలు ఆల్ రిజర్వ్ డ్ ఇవ్వడం వలన బీసీ లకు అన్యాయం జరుగుతుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఆల్ రిజర్వ్ డ్ 4 స్థానంలో బీసీ లకు కేటాయించి బీసీ లకు న్యాయం చేయాలనీ అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించేందుకు గాను కృష్ణాజిగూడెం, లింగంపల్లి, శ్రీపతిపల్లి, రాజవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో గద్ద కుమార్ పోలు శ్రీనివాస్, నారబోయన బిక్షపతి ఊరడి లింగయ్య, ఊరడి బుచ్చి రాజ్ సాదం రామరాజు మరపాక బుచ్చయ్య, ముడిక బీమయ్య, ఊరడి రవి, ఉరడి మల్లయ్య, సిపిఎం తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పలు గ్రామాల్లో క్లస్టర్ ఇంచార్జ్ ల సమావేశం




**సామాన్యుడి అస్త్రం జనగామ** గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ అభివృద్ధిని వివరించాలి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలుపాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి పలు గ్రామాల్లో క్లస్టర్ ఇంచార్జ్ ల సమావేశం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జిలు జనగామ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి మరియు జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ కౌన్సిలర్ మారబోయిన పాండు,బిఆర్ఎస్ జనగాం పట్టణం యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ , బీఆర్ఎస్ జనగామ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి, రైతు సమితి మండల అధ్యక్షులు బురెడ్డి ప్రమోద్ రెడ్డి సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ జనగామ మండలం లోని ఛీటకోడూరు చౌడారం, మరిగడి గ్రామంలో నాయకులు కార్యకర్తలతో సన్నహాక సమావేశ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మన బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు

# కరీంనగర్‌లో డీసీసీ రచ్చ...



**కరీంనగర్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో జిల్లా అధ్యక్షుల ప్రకటన అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది. డీసీసీ పీఠం ఆశించి భంగపడ్డ నేతలంతా పార్టీ ముఖ్యనేతల తీరుపై రుసరుసలాడుతున్నారు. పార్టీని నమ్ముకుని పని చేస్తే ఇదా మాకు మీరిచ్చే గౌరవం అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన సామాజిక వర్గాలను పక్కన పెట్టడం చర్చకు దారితీస్తోంది. పొలిటికల్ పార్టీలలో సామాజిక సమీకరణాలు చాలా కీలకం. అలాంటిది ఉత్తర తెలంగాణలో రాజకీయంగా చైతన్యం కలిగిన.. వెలమ సామాజిక వర్గానికి ఈసారి ఒక్క డీసీసీ కూడా దక్కకపోవడంపై చర్చ జరుగుతుంది. మొన్నటి వరకు నాలుగు జిల్లాలకు అంటే..వరంగల్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు ఉండే వారు. కానీ ఈసారి ఒక్క డీసీసీ పీఠం కూడా వెలమ వర్గానికి దక్కకపోవడంతో ఆ సామాజిక వర్గం నేతలు అసంతృప్తితో వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, మహబూబాబాద్ డీసీసీల ఎంపికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జనగామ డీసీసీ పోస్ట్‌ను గత ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీరెడ్డి ఆశించారు. వీరిద్దరికి కాకుండా కొంతకాలంగా పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న లకావత్ ధన్వంతికి జనగామ డీసీసీ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వడంపై కొందరు నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక మహబూబాబాద్ డీసీసీ ఆశించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డికి కాకుండా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ భార్య భూక్య ఉమాకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడంపై వెన్నం వర్గం రగిలిపోతోంది. ఇక ఉమ్మడి కరీంనగర్‌లోని జగిత్యాల డీసీసీ పోస్ట్‌ను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ తన వర్గానికి ఇప్పించుకోవాలనుకున్నారు. తన మద్దతు కూడా జువ్వాడి నర్సింగారావుకి ప్రకటించారు. కానీ మాజీమంత్రి జీవన్ రెడ్డి తన సీనియారిటీ అంతా ఉపయోగించి తన అనుచరుడు నందయ్యకు ఇప్పించుకున్నారు. దీంతో అటు సంజయ్..ఇటు జువ్వాడి ఇద్దరూ హర్ట్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ పెద్దల దగ్గర తన ఆవేదన వెళ్లగక్కారట ఎమ్మెల్యే సంజయ్. ఇక కరీంనగర్ డీసీసీ పదవిని కరీంనగర్ పార్లమెంట్ నుంచి పోటీ చేసిన వెలిచాల రాజేందర్ ఆశించారు. అయితే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు డీసీసీ పోస్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలకు డీసీసీలుగా అవకాశం ఇవ్వము అని చెప్పి ఇప్పుడెలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారట వెలిచాల. మేడ్చల్ డీసీసీ పదవిలో మరోసారి తననే కొనసాగించాలని హరివర్ధన్‌రెడ్డి కోరారు. కానీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వజ్రేష్ యాదవ్‌కే డీసీసీ పోస్ట్ ఇవ్వడంపై హరివర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇక నల్లగొండ డీసీసీ పదవిని గుమ్మల మోహన్ రెడ్డి ఆశించారు. మోహన్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రధాన అనుచరులలో ఒకరు. అయితే జిల్లాలో మంత్రి చెప్పిన వారికి కాకుండా..పున్నా కైలాష్ నేతకు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ ఆశించిన కంది శ్రీనివాస్ రెడ్డి కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారట. ఇక డీసీసీ దక్కిన వారిలో కూడా కొందరు అసంతృప్తితో ఉన్నారు. యాదవ కురుమ కోటాలో మంత్రి పదవి ఆశించిన బీర్ల అయిలయ్యకు..భువనగిరి డీసీసీ అధ్యక్ష పీఠం కట్టబెట్టారు. దీంతో తనను జిల్లాకే పరిమితం చేస్తున్నారనే అసహనంతో ఉన్నారట అయిలయ్య. మరో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కూడా అసంతృప్తితో ఉన్నారట. కాంగ్రెస్ తరఫున గెలిచిన ఎంబీసీ ఎమ్మెల్యేల్లో తాను ఒక్కడినే ఉన్నానని..మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతుంటే మరోసారి పెద్దపల్లి జిల్లాకే డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారని నిరాశలో ఉన్నారట. అసంతృప్తులు, నిట్టూర్పులు ఇలా ఉంటే..ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ డీసీసీల ఎంపిక కోసం మొదట్లో పెట్టిన రూల్స్ అన్నీ బ్రేక్ అయ్యాయి. ఒక్క పోస్టుకు ఒక్కరే ఉండాలని చెబితే..5 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు కార్పొరేషన్ ఛైర్మన్లు, 12మంది పార్టీ వైస్ ప్రెసిడెంట్లకు డీసీసీలలో చోటు దక్కింది. గతంలో డీసీసీలుగా పని చేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలనే నిబంధన పెట్టినా..నాగర్ కర్నూల్ డీసీసీగా కొనసాగుతున్న వంశీకృష్ణకే మరోసారి అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం డీసీసీలుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు నో ఛాన్స్ అని చెప్పారు. కానీ సిద్దిపేట జిల్లా డీసీసీ పోస్ట్‌ను..ఇప్పటి వరకు డీసీసీగా ఉన్న నర్సారెడ్డి కూతురు అంక్షారెడ్డికి ఇచ్చారు. ఇంకా మిరాకిల్ ఏంటంటే..డీసీసీ పోస్టుకు దరఖాస్తు కూడా చేయని శివసేనారెడ్డికి వనపర్తి జిల్లా పగ్గాలు కట్టబెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా ఎంపిక చేసేట్లు అయితే..ఏఐసీసీ పరిశీలకుల పర్యటనల పేరుతో హంగామా ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారు లీడర్లు. మొత్తం మీద డీసీసీల ఎంపిక కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిందట. పంచాయితీ ఎన్నికల ముందు నేతల మధ్య విభేదాలు పార్టీకి నష్టం చేస్తాయని జిల్లా నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఇష్యూను హస్తం పార్టీ పెద్దలు ఎలా సాల్వ్ చేస్తారో చూడాలి.

# ఎకరం ఏకంగా రూ. 137.25 కోట్లు



**హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉందని నిరూపిస్తూ.. కోకాపేట నియోపోలిస్ భూముల వేలంలో రికార్డు ధరలు పలికాయి. హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలికింది. ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం, అత్యాధునిక మౌలిక వసతులు, ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునే స్వేచ్ఛ వంటి కారణాల వల్ల ఈ ధరలు పెరిగాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా దూసుకుపోతుందో చెప్పడానికి కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో జరిగిన తాజా భూముల వేలం ఒక చక్కని ఉదాహరణ. ఇటీవలి కాలంలో భూముల ధరలు రికార్డు స్థాయిని దాటి.. అంచనాలకు అందని విధంగా అమ్ముడుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలకడం రియల్ ఎస్టేట్ రంగం బలాన్ని సూచిస్తోంది. సాధారణంగా భూముల ధరలను పెంచే అంశాల్లో.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సదుపాయాలు మెరుగ్గా ఉండటం.. ప్రముఖ ఐటీ కేంద్రాలు, ఆర్థిక జిల్లాలు (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) , పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా ఉండటం.. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విధానాలు ఉన్నాయి. ఈ మూడు అంశాలు హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో బలంగా ఉన్నాయి. ముఖ్యంగా రాయదుర్గం, కోకాపేట వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లకు దగ్గరగా ఉండటం వల్ల భూముల విలువ ఊహించని విధంగా పెరుగుతోంది. ఇటీవల రాయదుర్గంలో జరిగిన మరో వేలంలో ఎకరం భూమి కనీస ధర రూ. 101 కోట్లుగా నిర్ణయిస్తే.. వేలంలో అది రూ. 177 కోట్లు పలికింది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భూముల కోసం సంస్థలు ఎంత పోటీ పడుతున్నాయో స్పష్టం చేస్తోంది. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్ ప్రాంతంలో భూములు రికార్డు ధర పలకడానికి బలమైన కారణాలు ఉన్నాయి. వాటిలో.. గ్లోబల్ స్టాండర్డ్స్ ఒకటి. హెచ్ఎండీఏ ఈ లేఅవుట్‌ను సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసింది. 45 మీటర్ల వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు, ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు వంటి అత్యాధునిక మౌలిక వసతులను కల్పించారు. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి ఆకాశమే హద్దుగా భవనాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తున్నారు. దీనివల్ల బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలు, నివాస సముదాయాలు నిర్మించేందుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతాయి. కోకాపేట ప్రాంతం ఒకవైపు 'ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)'కు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో నగరం చుట్టూ ఎక్కడికైనా త్వరగా చేరుకోవచ్చు. మరోవైపు రాయదుర్గం ఐటీ కంపెనీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు చాలా దగ్గరగా ఉంది. మరో అంశం.. విమానాశ్రయానికి అనుసంధానం. అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 20 నిమిషాల్లో చేరుకునే సౌకర్యం ఉండటం వలన.. దేశ విదేశీ బడా కంపెనీలు తమ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. ఈ అన్ని కారణాల వల్ల కోకాపేట నియోపోలిస్ ప్లాట్‌లకు రికార్డు ధరలు పలికాయి. సర్వే నంబర్ 18 లోని 5.31 ఎకరాల భూమికి ఎకరానికి రూ. 137.25 కోట్ల ధర పలికింది.

# ఎమ్మెల్యే సోదరుడి ఆస్తులు అటాచ్ మెంట్

**హైదరాబాద్ :** అక్రమ మైనింగ్, మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి యజమానిగా ఉన్న సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు చెందిన సుమారు రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ విభాగం జప్తు చేసింది. ఈ మేరకు ఈడీ కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థ తమకు కేటాయించిన క్వారీ పరిమితికి మించి తవ్వకాలు జరపడంతో పాటు, ప్రభుత్వానికి సంబంధించిన ఇతర భూముల్లోనూ అక్రమ మైనింగ్‌కు పాల్పడింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో గూడెం మధుసూదన్‌రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. ఈ అక్రమ మైనింగ్ వల్ల రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రూ. 39.08 కోట్ల




నష్టం వాటిల్లింది. అయితే నిందితులు ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా సుమారు రూ. 300 కోట్లు లబ్ధి పొందారని వెల్లడైంది. పోలీసుల దర్యాప్తు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో గతంలోనే సోదాలు నిర్వహించి, కీలక ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకుంది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు కేటాయించిన మైనింగ్ లైసెన్సును మధుసూదన్‌రెడ్డి, జి. విక్రమ్‌రెడ్డి భాగస్వాములుగా ఉన్న జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్‌కు సబ్-కాంట్రాక్టుకు ఇచ్చారు. ఈ విధంగా లైసెన్సును బదిలీ చేయడం నిబంధనల ప్రకారం చెల్లదని ఈడీ పేర్కొంది. మైనింగ్ ఉత్పత్తుల అమ్మకాలు చాలావరకు నగదు రూపంలోనే జరిగాయని, తద్వారా అక్రమ ఆదాయాన్ని దాచిపెట్టినట్లు ఈడీ వెల్లడించింది. అక్రమ మైనింగ్ ద్వారా ఆర్జించిన సొమ్మును ఉపయోగించి మధుసూదన్‌రెడ్డి బినామీల పేర్ల మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేరకు ఈడీ మొత్తం రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఇందులో స్థిరాస్తులు రూ. 78.93 కోట్లు, బినామీల పేర్ల మీద కొనుగోలు చేసిన 81 ఆస్తులు, చరాస్తులు రూ. 1.12 కోట్లు, నిందితుల పేర్లమీద ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు కలిపి మొత్తం రూ. 80.05 కోట్లు సీజ్ చేశారు

## మోగిన నగారా

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని ఆమె అన్నారు. ఎన్నికల షెడ్యూల్‌ను సెప్టెంబర్ 29న ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే వచ్చిందని ఆమె గుర్తు చేశారు. తొలి దశలో 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు... రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలకు, 38,350 వార్డులకు... మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలకు, 36,452 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.66 కోట్ల మంది గ్రామ ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లను నవంబర్ 27 నుంచి స్వీకరిస్తారు. రెండో విడత ఎన్నికలకు నవంబర్ 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు.

## జీహెచ్ఎంసీలో లోకల్‌బాడీలు

-మొదటిపేజీ తరువాయి

కలపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని అలాగే ఉంచాలా... లేక విభజించాలా అనేది భవిష్యత్‌లో నిర్ణయం తీసుకుంటాం.. రాబోయే పదేళ్ళకు సరిపడే విద్యుత్ అవసరం పై సుధీర్ఘంగా చర్చించాం. 2 వేల మెగావాట్ల పంప్ స్టోరేజ్ పవర్ కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ వ్యవస్థ లో పారదర్శకత కోసమే కొత్త డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. కొత్తగా స్థాపించే పరిశ్రమలకు తామంతట తామే విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించాం. ప్రభుత్వ అంతర్గత విషయాలు బయటకు చెప్పేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ అంశంపై కూడా కేబినెట్ లో చర్చ జరిగింది. దీనికి పై ఎంక్వరీ జరుగుతుంది అని శ్రీధర్‌బాబు అన్నారు.

**ఇంకా కేబినెట్ నిర్ణయాలు ఏంటంటే..**

విద్యుత్ ఉత్పాదన పెంచేందుకు 3 వేల మెగావాట్ల కోసం టెండర్లకు ఆహ్వానం
హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్‌కు ఆమోదం
విద్యుత్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా ప్రణాళిక అమలు
మహా నగరాన్ని 3 విభాగాలు విభజించి అండర్ గ్రౌండ్ పనులు
రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటునకు ఆమోదం
మిషన్ భగీరథ, మెట్రో వాటర్ సప్లై కొత్త డిస్కం పరిధిలోకి
ఇప్పుడున్న విధానంలోనే పరిశ్రమలకు విద్యుత్ సరఫరా
సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఆమోదం
రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయం
ములుగు మండలం లోని జగ్గన్న పేట గ్రామంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు 40 ఎకరాల కేటాయింపు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు ఏటీసీ ఏర్పాటు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సబ్ కమిటీ రికమండేషన్ ప్రకారమే ఇండస్ట్రియల్ పాలసీ జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల కాలుష్య రహిత నగరం గా మార్చడం కోసమే ఈ నిర్ణయం. గత ప్రభుత్వాలు ప్రయత్నాలు చేశాయి.. మేమూ చేస్తున్నాం. ఇది సరైన నిర్ణయం. హరీష్ రావు, కేటీఆర్ రాజకీయ విమర్శలు మానుకోవాలి. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రెఫరెండం అని కేటీఆర్ సవాల్ చేశారు. గతంలో ఇండస్ట్రీ మినిస్టర్ గా కాలుష్య పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ కు అవతల వైపు మళ్లించాలని కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఇండస్ట్రీ ఏరియా ను హౌసింగ్ ఏరియా మార్చి డబ్బులు దండుకున్నారు. కేటీఆర్ మాటల్లో రవ్వంత నిజం కూడా లేదు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దనే ఔటర్ లోపల ఉన్న పరిశ్రమలు తరలించాలని నిర్ణయం తీసుకున్నాం. కాలుష్యం నుంచి హైదరాబాద్ ను బయటపడేందుకు పరిశ్రమల తరలింపు చేపట్టాం. జనాభా లేని చోటు కు పరిశ్రమలు తరలించడమే మా ప్రయత్నం. ప్రభుత్వం కు లబ్ది చేకూరే నిర్ణయం పై కేటీఆర్ విమర్శలు చేయడం ఏంటి?. కేటీఆర్ తనకు కావాల్సిన వ్యక్తులకు ల్యాండ్ కన్జర్వేషన్ చేశారు. ఆయనలా తన మనుషులకు లబ్ది చేసేలా మా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోలేదు. మా పాలసీ అందరికీ ఉపయోగపడుతుంది అని అన్నారు.

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను క్రాస్ చేయాలని అనుకుంటున్నాడు..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

## మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదు

**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ నేపథ్యంలో కరీంనగర్ బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ బంపరాఫర్ ప్రకటించారు. తమ పార్టీ బలపరిచే అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులిస్తానంటూ ప్రకటించారాయన. మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదు. ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ఇన్సెంటివ్ ఇస్తానని బీఆర్ఎస్ మాట తప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు. నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే. ఎన్నికలు జరిగేది కూడా కేంద్ర నిధుల కోసమే. కాబట్టి ఆలోచించి నిర్ణయం తీసుకోండి. పొరపాటు చేస్తే 5 ఏళ్ల నరక యాతన తప్పదు అంటూ కీలక వ్యాఖ్యలే చేశారాయన.

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం షెడ్యూల్ రిలీజ్ చేసింది. షెడ్యూల్ రిలీజ్ నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ఐఏఎస్ రాణి కుముదిని దేవి మీడియా ముఖంగా వెల్లడించారు.

**మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

ఫేజ్ 1లో కోసం.. నవంబర్ 27 నుండి నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 11న పోలింగ్
ఫేజ్2 కోసం.. 30 నవంబర్ నుండి నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 14న పోలింగ్
ఫేజ్3 కోసం.. డిసెంబరు 3 నుండి నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 17న పోలింగ్

# అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2002 మరియు 2025 ఓటర్ల మ్యాపింగ్‌పై కలెక్టర్ సమీక్ష

**గడవులోగా పూర్తి చేయకుంటే కఠిన చ ర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈ సి ఐ.) ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్/జిల్లా అధికారి ఈరోజు జిల్లాలోని మూడు నియోజకవర్గాలు అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల ఓటర్ల మ్యాపింగ్‌పై ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. 2002 నాటి ఓటర్ల మ్యాపింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లక్ష్యంగా, 2002 సంవత్సరంలో 35 ఏళ్లు పైబడిన ఎలక్టార్స్ 2025లో కూడా ఉన్నట్లయితే, వారందరి మ్యాపింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు అన్ని నియోజకవర్గాల ఈ ఆర్ ఒ,లు, తహశీల్దార్లు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్స్ యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలోని జీ. మాడుగుల, కొయ్యూరు మండలాలతో పాటు, రంపచోడవరం నియోజకవర్గంలోని వై.రామవరం ప్రాంతంలో ఎలక్టార్స్ మ్యాపింగ్ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నట్టు కలెక్టర్ గుర్తించారు. తక్కువ నమోదు కారణంగా పాడేరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (జాయింట్ కలెక్టర్) ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నవంబర్ 27వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో,) వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున, ఈ రెండు రోజుల్లో ప్రొజెనీ మ్యాపింగ్ మొత్తం పూర్తి చేయాలని కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. రెండు రోజుల్లో పురోగతి మెరుగుపరచకపోతే, సంబంధిత బి ఎల్ ఒ,లకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం తో పాటు, ఈ సి ఐ,నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రోగ్రెస్ లేని బిఎల్‌ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. నవంబర్ 27న జరుగనున్న చీఫ్ ఎలక్టోరల్ అధికారి వారి వీడియో కాన్ఫరెన్స్ నాటికి పెండింగ్ మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 7వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ (ఐ ఏ ఎస్,) అల్లూరి జిల్లాను సందర్శిస్తారని, ఆ సమయానికి 2002 నుండి 2025 వరకు ఎలక్టార్స్ మ్యాపింగ్ శతశాతం పూర్తి చేయాలని, లోపాలు ఉంటే తహశీల్దార్లపై/ ఏ ఇ ఆర్ ఒ, ల పై కూడా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. బిఎల్‌ఓలుగా పనిచేస్తున్న వి ఆర్ ఓ,లు, విలేజ్ సర్వేయర్లతో పాటు, వ్యవసాయ సహాయకులు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు సహా ఇతర శాఖల సిబ్బంది కూడా తమ పనిని పూర్తిగా కేంద్రీకరించాలని ఆదేశించారు. దీనికి ఏం పి డి ఓ,లు మరియు సంబంధిత ఉన్నతాధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. మ్యాపింగ్‌తో పాటు, కొత్తగా నమోదైన ఓటర్ల దరఖాస్తులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఓటర్ కార్డుల్లో సవరణలు, మరియు మైగ్రేషన్/షిఫ్టింగ్ దరఖాస్తులను కూడా వెంటనే విచారణ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, పాడేరు ఆర్డిఓ ఎం వి ఎస్ లోకేశ్వర రావు, అన్ని మండలాల తహసీల్దార్లు, సూపర్వైజర్ లు, బిఎల్‌ఓలు తదితరులు హాజరయ్యారు.

# గిరిజనుల శ్రమకు సాక్ష్యండెర్నికప్పల గొంది మధ్య తాత్కాలిక వంతెన ప్రారంభం



**యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య**





**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** తుఫాన్ ధాటికి ధ్వంసమైన వాగుపె గ్రామస్తులే చేతులతో తీర్చిన మార్గం అరకు నియోజకవర్గం, అరకు వ్యాలీ మండలం, సిరగం గ్రామపంచాయతీ పరిధిలో డెర్ని కప్పల గొంది గ్రామాల మధ్య గల వంతెన ముంతా తుఫాన్ సమయంలో కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. నెలల తరబడి రాకపోకలు నిలిచిపోయి, విద్యార్థులు గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామస్థులు ఆదుకొనే నలుదిశలా నేతలను తిరగకుండానే స్వయంగా ముందుకు వచ్చారు. తీవ్ర ఒడిదుడుకులు మధ్య యువత, పెద్దలు కలిసి వారం రోజులపాటు అహర్నిశలు పనిచేసి, పెద్ద కర్రలతో తాత్కాలిక వంతెన నిర్మాణాన్ని పూర్తి చేశారు. గ్రామ శ్రామిక శక్తి కట్టిన ఈ వంతెన ఆదివాసీ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ తాత్కాలిక వంతెనను వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య ప్రారంభించారు. అనంతరం నూతన వంతెనపై ద్విచక్ర వాహనంపై ప్రయాణించి స్థానికుల ఆనందాన్ని పంచుకున్నారు. "సర్కార్ ఎవర్రా చూసేది మన సమస్య మనమే పరిష్కరించుకున్నాం!" ౹ రేగం చాణక్య ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ"ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురు చూసి కాలం వృథా చేయకుండా, గిరిజనులు స్వయంగా పరిష్కార మార్గం సృష్టించుకోవడం గొప్ప విషయం. ఇది వారి సంకల్పబలం, ఐక్యత, శ్రమకు నిలువెత్తు నిదర్శనం. రోజూ అనేక గ్రామాల ప్రజలు ఈ వంతెనపై ఆధారపడుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఆయా శాఖలు స్పందించి స్థిరమైన వంతెన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల శ్రమకు సాక్ష్యమైన వంతెన తుఫాన్ సమయంలో వంతెన కొట్టుకుపోయి నెలలైనా అధికార వ్యవస్థ స్పందించకపోవడంతో పాఠశాల చిన్నారులు, గిరిజన కుటుంబాలు ప్రాణాలకు తెగించి వాగు దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే గ్రామస్తులు స్వయంగా నిర్మించిన తాత్కాలిక వంతెన, సమస్యను ఎదుర్కొనే గిరిజనుల ధైర్యానికి గుర్తుగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ సిరగం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కిల్లో జగన్ వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి సోబోయి గాసి, పాంగి గోపాల్‌రావు, పాంగి అప్పలస్వామి కిల్లో రామ్మూర్తి, కిల్లో అప్పలస్వామి సోబోయి రామ్మూర్తి, వంతల రామ్మూర్తి మోహన్, రవి, కిల్లో సోమేష్ వంతల రాజారావు, పాంగి రాజారావు, కిల్లో బొంజుబాబు గ్రామ యువత, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# " కలెక్టర్ ఆఫీస్‌కి నాలుగు కిలో మీటర్లు కానీ సిగ్నల్‌కు కిలోమీటర్ల దూరం"

**అడ్డుమండసన్యాసమ్మ పాలెం గ్రామాల ప్రజల మనోవేదన సెల్ టవర్ కోసం 1500 మొబైల్ వినియోగదారుల సంతకాల దరఖాస్తు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం: అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అడ్డుమండ, సన్యాసమ్మ పాలెం గ్రామాలు ఇప్పటికీ ఫోన్ సిగ్నల్, ఇంటర్‌నెట్ సేవలకై ఆశగా ఎదురుచూస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం ఇవ్వాలన్నాప్రభుత్వ పథకాల వివరాలు తెలుసుకోవాలన్నా ఓటీటీ, విద్య, ఉద్యోగ పరీక్షల కోచింగ్ అన్నాప్రతి అడుగులో నెట్ లేక సతమతమవుతున్నామని గ్రామస్థులు వేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెండు గ్రామాల ప్రజలు కలసి సెల్ టవర్ మంజూరైందే సమస్యకు శాశ్వత పరిష్కారం అని నమ్ముతూ పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టారు. పంచాయతీలో 3,000 మందికి పైగా నివసిస్తుండగా, వారిలో 1,500 మందికి పైగా మొబైల్ వినియోగదారులే ఉన్నారని దరఖాస్తులో పేర్కొన్నారు. సిగ్నల్ కోసం ఎత్తైన కొండలపైకి వెళ్లాల్సిన పరిస్థితి గ్రామాల్లో ఫోన్ సిగ్నల్ అందకపోవడంతో ఎవరైనా అత్యవసర సమాచారం ఇవ్వాలంటే కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని, కొంతమంది విద్యార్థులు పాఠాలు వినడానికి కొండలపైకి వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. "గ్రామాలు కలెక్టర్ ఆఫీస్ పక్కనే ఉన్నా మేము ఇంకా డిజిటల్ కనెక్టివిటీ కోసం పోరాటం చేస్తూనే ఉన్నాం" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. "మా పంచాయతీకి ఒక సెల్ టవర్ తప్పనిసరి" గ్రామ ప్రజల విజ్ఞప్తి పాడేరు ఐటీడీఏ పీవో కి సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామ ప్రజలు అందజేశారు. "మా పంచాయతీ అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు, అత్యవసర సమయాల్లో ప్రాణరక్షణకుసెల్ టవర్ అత్యవసరం. దయచేసి వెంటనే మంజూరు చేయాలి" అని ప్రజలు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పందించి డిజిటల్ చీకట్లు తొలగించాలని గ్రామస్తుల ఆకాంక్ష డిజిటల్ యుగంలో కూడా తమ గ్రామాలు నెట్‌వర్క్ లేని దీవుల్లా మారిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నారు.



## మత్యగుండం దేవస్థాన ప్రాంగణం కాంతులు విరజిమ్మేలా...

**మఠం పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ప్రత్యేక చొరవ**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మఠం పంచాయతీ ప్రాంగణంలో కార్యదర్శి,శివకుమార్ ఆధ్వర్యంలో, మఠం పంచాయతీ శానిటేషన్ వర్కర్ , కొఠారి.సూరిబాబు తమ సేవాభావంతో ముందుకు వచ్చి మత్యగుండం దేవస్థానం ఆవరణంలో ఉన్న చెత్తకుప్పలను పూర్తిగా శుభ్రపరచడం స్థానికుల ప్రశంసలు పొందుతున్నారు. శ్రద్ధ, సేవ, స్వచ్ఛత ౹ మఠం గ్రామంలో మారుమ్రోగిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తి దేవస్థాన ప్రాంగణంలో నెలలుగా పేరుకుపోతున్న చెత్త, పూల చెత్త, పేపర్ వ్యర్థాలు, పొదలతో భూభాగం అపరిశుభ్రంగా మారిన నేపథ్యంలో, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ముందడుగు వేసి ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొఠారి, సూరిబాబు అత్యంత కష్టపడి చెత్తకుప్పలను తొలగించి, పరిసరాలను శుభ్రంగా, పరిశుభ్రంగా మార్చారు. గ్రామ పరిశుభ్రతలో నూతన మార్గదర్శకులు దేవస్థానం ప్రాంగణం క్రమంగా అందం కోల్పోతుందనే ఆందోళనతో శివకుమార్ తీసుకున్న చర్య గ్రామ ప్రజలను స్ఫూర్తి పరిచింది.

**గ్రామ పెద్దలు మాట్లాడుతూ...౹**

౧ "దేవాలయాన్ని శుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత. ఈ ప్రయత్నం గ్రామానికి మంచి సందేశం ఇచ్చింది," అని అభినందించారు. పంచాయతీ కార్యదర్శిపై ప్రజల ప్రశంసలు గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతపై కృతనిశ్చయంగా పని చేసే శివకుమార్‌ను ప్రజలు ప్రశంసిస్తూ

**"మఠం అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి అభినందనీయం" అని తెలిపారు.**

పరిశుభ్రతే దేవాలయ సౌందర్యానికి ప్రతిబింబం ఈ శుభ్రత కార్యక్రమంతో దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతం తిరిగి శోభాయమానంగా, శాంతమయమైన పర్యావరణంతో దర్శనమిస్తుంది. పంచాయతీ ప్రజలు గ్రామస్తులు ప్రత్యేకత తీసుకొని పరిశుభ్రత పనిగా పెట్టుకున్న పంచాయతీ కార్యదర్శిని, మరియు, శాటేషన్ కార్మికుడు.(కొఠారి, సూరిబాబు.) ని అభినందిస్తున్నారు.

## రైతన్న మీకోసం"ఏ గొచ్చరి గ్రామంలో పంటలపై విస్తృత అవగాహన

**– అరకు మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్, కంబిడి జ్ఞాన ప్రకాశ్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం ౹ గూడ పంచాయితీ, గొచ్చరి గ్రామం: రైతు సంక్షేమాన్ని ముఖ్య ఉద్దేశ్యంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "రైతన్న మీకోసం" కార్యక్రమం భాగంగా ఈరోజు గొచ్చరి గ్రామంలో పంటల నిర్వహణ, శాస్త్రీయ పద్ధతులు, మరియు పంచ సూత్రాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులకు పంట ఉత్పాదకత పెంపు, నీటి వినియోగం, ఎరువుల వినియోగం, క్లైమేట్ స్మార్ట్ ఫార్మింగ్, మరియు మార్కెట్ అవకాశాలపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో గూడ గ్రామ సర్పంచ్ శ్రీమతి కంబిడి సరోజ కుమారి, అరకు ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాశ్, సచివాలయ సిబ్బంది, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ "రైతుల ఆదాయం పెరగడం, పంటల నష్టాలు తగ్గడం, శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా పంటల ఉత్పత్తి పెరగడం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో రైతులకు ఎంతో ఉపయోగకరమైంది" అని పేర్కొన్నారు. అరకు ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాశ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆధునిక పద్ధతుల వల్ల రైతులు మార్కెట్ పోటీకి తగిన పంటలు పండించగలుగుతారని, ప్రతి రైతు ఈ పంచ సూత్రాలను అమలు లోకి తీసుకురావాలని సూచించారు. సచివాలయ సిబ్బంది రైతులతో ప్రత్యక్షంగా సంభాషించి వారి సందేహాలను నివృత్తి చేశారు. పంటల పెంపకంలో పాటించాల్సిన జాగ్రత్తలు, నీటి సమర్థ వినియోగం, విత్తనాల ఎంపిక, మరియు నూతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతుల్లో మంచి స్పందనను రేకెత్తించింది. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరగడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు కోరారు.

## మెగా జాబ్ మేళా 12 కంపెనీల్లో ఉద్యోగావకాశాలు

**యువతకు సువర్ణావకాశం**

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి : పాడేరు, నవంబర్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నిరుద్యోగ యువతకు శుభవార్త. ఈ నెల 28వ తేదీ శుక్రవారం పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, నైపుణ్య జిల్లా అధికారి డా. పి. రోహిణి ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ?ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు ఇది ఒక సువర్ణావకాశం అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 12 కంపెనీలు పాల్గొంటున్నాయి. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారెవరైనా ఈ మేళాలో పాల్గొనడానికి అర్హులు. అర్హులైన అభ్యర్థులకు కంపెనీలు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లను జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చదువుకున్న యువతి యువకులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని డా. పి. రోహిణి సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 6302636174 లేదా 7569923256 నెంబర్లను సంప్రదించవచ్చు.

# మత్స్యగుండం దేవస్థాన ప్రాంగణం కాంతులు విరజిమ్మేలా...










**మఠం పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ప్రత్యేక చొరవ**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మఠం పంచాయతీ ప్రాంగణంలో కార్యదర్శి,శివకుమార్ ఆధ్వర్యంలో, మఠం పంచాయతీ శానిటేషన్ వర్కర్ , కొర్రా.సూరిబాబు తమ సేవాభావంతో ముందుకు వచ్చి మత్స్యగుండం దేవస్థానం ఆవరణంలో ఉన్న చెత్తకుప్పలను పూర్తిగా శుభ్రపరచడం స్థానికుల ప్రశంసలు పొందుతున్నారు.శ్రద్ధ, సేవ, స్వచ్ఛత ం మఠం గ్రామంలో మారుమ్రోగిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తి దేవస్థాన ప్రాంగణంలో నెలలుగా పేరుకుపోతున్న చెత్త, పూల చెత్త, పేపర్ వ్యర్థాలు, పొదలతో భూభాగం అపరిశుభ్రంగా మారిన నేపథ్యంలో, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ముందడుగు వేసి ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొర్రా, సూరిబాబు అత్యంత కష్టపడి చెత్తకుప్పలను తొలగించి, పరిసరాలను శుభ్రంగా, పరిశుభ్రంగా మార్చారు. గ్రామ పరిశుభ్రతలో నూతన మార్గదర్శకులు దేవస్థానం ప్రాంగణం క్రమంగా అందం కోల్పోతుందనే ఆందోళనతో శివకుమార్ తీసుకున్న చర్య గ్రామ ప్రజలను స్ఫూర్తి పరిచింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ....ం ʼ "దేవాలయాన్ని శుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత. ఈ ప్రయత్నం గ్రామానికి మంచి సందేశం ఇచ్చింది," అని అభినందించారు. పంచాయతీ కార్యదర్శిపై ప్రజల ప్రశంసలు గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతపై కృతనిశ్చయంగా పని చేసే శివకుమార్‌ను ప్రజలు ప్రశంసిస్తూ "మఠం అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి అభినందనీయం" అని తెలిపారు. పరిశుభ్రతే దేవాలయ సౌందర్యానికి ప్రతిబింబం ఈ శుభ్రత కార్యక్రమంతో దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతం తిరిగి శోభాయమానంగా, శాంతమయమైన పర్యావరణంతో దర్శనమిస్తుంది. పంచాయతీ ప్రజలు గ్రామస్తులు ప్రత్యేకత తీసుకొని పరిశుభ్రత పనిగా పెట్టుకున్న పంచాయతీ కార్యదర్శిని, మరియు, శానిటేషన్ కార్మికుడు.( కొర్రా, సూరిబాబు.) ని అభినందిస్తున్నారు.

# జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు అట్టహాసంగా - శాస్త్ర విజ్ఞానమే సమాజ పురోగతికి పునాది అతిథుల సందేశం

**అల్లూరి జిల్లా చెకుముకి అధికారి, టి. నాగేశ్వరరావు.**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తలారి సింగి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రజ్ఞాన, తర్కశక్తి, పరిశోధనా మేథస్సును పెంపొందించే దుకు ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ కార్యక్రమం శాస్త్రీయ దృక్పథం ఏర్పాటు దిశగా విద్యార్థుల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిందని నిర్వాహకులు ప్రకటించారు. శాస్త్రపరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె. ప్రసాద్ సంబరాలకు హాజరై మాట్లాడారు. మూఢ నమ్మకాలు, అవివేకాలను పూర్తిగా వీడి శాస్త్రీయ ఆలోచన వైపు సమాజాన్ని నడిపించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. "విద్యార్థులు విజ్ఞానభరిత సమాజ నిర్మాణానికి రేపటి శిల్పులు" అని అభిప్రాయపడ్డారు.14 పాఠశాలల నుంచి ప్రతిభావంతుల పోటీ పాడేరు ఐటిడిఏ పరిధిలోని 11 మండలాల్లో మండలస్థాయిలో గెలుపొందిన 14 పాఠశాలల విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శాస్త్ర విన్యాసాలు, ప్రశ్నోత్తరాలు, ప్రయోగాలు, మోడల్స్ ప్రదర్శనతో కార్యక్రమం ఆకట్టుకుంది. రాష్ట్రస్థాయికి రెండు పాఠశాలలు ఎంపిక జిల్లాస్థాయిలో జరిగిన పోటీలలో ప్రభుత్వ పాఠశాలల విభాగం: అనంతగిరి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలల విభాగం: పెదబయలు సెయింట్ ఆన్స్ స్కూల్ అత్యుత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యాయి. ఈ రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు డిసెంబర్ 2123 మధ్య కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు హాజరు కానున్నట్టు జె.విజి.వి జిల్లా ప్రధాన కార్యదర్శి యండ మూరి పారయ్య ప్రకటించారు. పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు, జిల్లా స్థాయిలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, నిర్వాహకులు, వాలంటీర్లు, స్కూల్ స్టాఫ్ అందరికీ పారయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ... "శాస్త్ర విజ్ఞానమే సమాజ పురోగతికి ప్రధాన పునాది. చెకుముకి సంబరాల ద్వారా పిల్లలు పొందుతున్న అనుభవం పుస్తకాల పరిమితిని దాటి, పరిశీలన, విశ్లేషణ, అన్వేషణ దిశగా వారికి కొత్త దారులు చూపుతోంది. మూఢనమ్మకాలను ప్రశ్నించే ధైర్యం, తర్కబద్ధంగా ఆలోచించే శక్తి విద్యార్థుల్లో పెరగాలి. ఈ కార్యక్రమం ఆ దిశలో పట్టు బిగిస్తోంది" అన్నారు. "విజ్ఞానపూర్వక దృక్పథం లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యం. ఈ సంబరాలలో విద్యార్థులు చూపుతున్న సృజనాత్మకత, ప్రయోగాలు, మోడల్స్‌రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిశోధకులు ఈ పాఠశాలల్లోనే తయారవుతారు. విద్యార్థులు శాస్త్రాన్ని కేవలం కాక, జీవన విధానంగా స్వీకరించాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# గిరిజనుల ఆరోగ్య భద్రత కోసం మొబైల్ హెచ్ఐవి కౌన్సిలింగ్ పరీక్ష కేంద్రం ప్రారంభం

**అల్లూరి జిల్లా కలెక్టర్, ఎస్ దినేష్ కుమార్,**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ముఖ్యంగా గిరిజన దూర ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి రోగులకు సేవలందించుటకు మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ టెస్టింగ్ సెంటర్ ఐ సి టి సి వాహన సేవలు మరింత కీలకం కానున్నాయని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ రాష్ట్ర ఎయిడ్స్ వ్యాధి లో సంచలనంగా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు కొత్త సంచార ఐ సి టి సి వాహన సేవా వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంచార ఐ సి టి సి వాహనం ఇంటింటికి వెళ్లి కౌన్సెలింగ్, టెస్టింగ్ అవగాహన కార్యక్రమాలను అందించనున్నదని తెలి పారు ఈ చర్య ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ ముందడుగు చర్యగా తేలికైన యాక్సెస్ సదుపాయాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తు ప్రజలకు వ్యాధి పై అవగాహన పెంచేందుకు ఈ వాహనం కీలక పాత్రపోషిం చునున్నదన్నారు. ఈ సేవ ద్వారా ప్రజలకు స్వచ్ఛ మైన, నిష్పక్ష పాత హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే అవకాశ కల్పించి, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని తగ్గించడానికి సహాయపడుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ మాట్లా డుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమకూ ర్చిన సంచార హెచ్ఐవి కౌన్సిలింగ్ పరీక్ష కేంద్రాల కేంద్రాన్ని జిల్లాకు కేటాయిం చడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్య కేంద్రాలకు దూరంగా ఉండి హెచ్ఐవి సర్వీసెస్ అందుకోలేని ప్రదే శాలకు మరియు హై రిస్క్ జనాభా ఉన్న ప్రదేశాలకు, పారిశ్రామిక కేంద్రాలలో పని చేస్తున్న వలస కూలీలకు జిల్లాలోని పాజిటివ్స్ తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ మొబైల్ ఐ సి టి సి సంచార వాహనం సేవలందిస్తుందన్నారు ఈ మొబైల్ ఐ సి టి సి కేంద్ర దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందితో మరియు స్వచ్ఛంద సేవా సంస్థ లతో ఇతర వాలంటీ ర్స్ వ్యవస్థతో కలిసి పనిచేస్తుందని ఈ కేంద్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ కి సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని , కరపత్రాలు వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే నిమి త్తం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఈ సంచార హెచ్ఐవి కౌన్సిలింగ్ , పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని, కావున జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఐవి బారిన పడకుండగా ప్రతి ఒక్కరు తెలుసుకొని జాగ్రత్త పడాలని ఆయన సూచించారు. జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి నియంత్రణ అధికారి డా.కిరణ్ కుమార్ ప్రసంగిస్తూ ఈ సంచార హెచ్ఐవి కౌన్సి లింగ్, పరీక్ష కేంద్రంలో ఒక కౌన్సిలర్ ల్యాబ్ టెక్నీషియన్ , అటెండర్ డ్రైవర్ ఉంటారని వారు ప్రతి రోజు హెచ్ఐవి టిబి, సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తారని ఆయనే తెలియజేశారు. ఈ సేవలో ఐసీటీసీ కౌన్సిలర్లు, పి పి టి సి టి కౌన్సిలర్లు కూడా నియమి తులుగా ఉండి, వ్యక్తిగత రహస్యత కు పూర్తి గౌరవం ఇవ్వబడుతుంద న్నారు. సంచార ఐసిటిసి వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరింత మందికి వైద్య సేవలు చేరే బాటలో రాష్ట్రం సుస్థిర మరియు సమగ్ర ఎయిడ్స్ నియంత్రణ విధానాలను అమలు చేస్తోందన్నారు జిల్లా ప్రజలు ఈ సదుపాయాల ను వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు నిర్వ హించు కుంటూ ఆరోగ్య వంతమైన పరిపూ ర్ణమైన జీవనాన్ని గడపాలన్నారు ఈ కార్యక్రమంలో , ఎ టెక్నికల్ నిపుణులు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు, డి ఎం డి ఒ ఎస్ చిరంజీవి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వి కిరణ్, కైలాష్,చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆర్చరీ పోటీలకు అర్హత సాధించిన సాయి తేజకు జిల్లా కలెక్టర్ ఆర్థిక సాయం

**జిల్లా ప్రతిభ దేశ వేదికపై మెరవాలి కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్**

**అరుణాచల్ ప్రదేశ్‌లో జరగనున్న సబ్-జూనియర్ నేషనల్స్‌కు ఎంపిక**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** జాతీయ స్థాయిలో క్రీడా రంగంలో మేటి ప్రతిభను చాటుతున్న అల్లూరి జిల్లా విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు జిల్లా పరిపాలన ముందుకు వచ్చింది. సబ్ జూనియర్ నేషనల్ ఆర్చరీ పోటీలకు అర్హత సాధించిన వంతాల లలిత్ సాయి తేజకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఈరోజు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ం**

"విలువిద్యలో ఏకాగ్రత, క్రమశిక్షణ, నిరంతర సాధన అత్యంత కీలకం. సాయి తేజ కృషి, ప్రతిభ వల్లే జాతీయ స్థాయిలో అవకాశాన్ని అందుకున్నాడు. రాబోయే పోటీల్లో మొదటి స్థానాన్ని సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మరింత గౌరవం తీసుకురావాలి," అన్నారు. హుకుంపేట మండలం శోభకోట పంచాయతీకి చెందిన లలిత్ సాయి తేజ ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అరకు స్పోర్ట్స్ స్కూల్ లో ఏడో తరగతి చదువుతున్నాడు. విలువిద్యలో పదునైన ప్రతిభను ప్రదర్శిస్తున్న అతడు, రాబోయే సబ్ జూనియర్ నేషనల్ ఆర్చరీ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొననున్నారు. జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు కావలసిన ప్రయాణ ఖర్చులు మరియు ఇతర అవసరాల కోసం కలెక్టర్ స్వయంగా ఆర్థిక సహాయం అందించడం విద్యార్థి కుటుంబాన్ని ఆనందంలో ముంచెత్తింది. నవంబర్ 30వ తేదీన అరుణాచల్ ప్రదేశ్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక పోటీల కోసం సాయి తేజ సిద్ధమవుతున్నాడు. జిల్లా అధికారులు, క్రీడా శాఖ ప్రతినిధులు, స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు అతనికి శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజనులపై అనుచిత వ్యాఖ్యలు హుకుంపేటలో ఉద్రిక్తత ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఐకి వినతి



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట ం మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాల పార్కింగ్ విషయమై షాప్ యాజమానులు మరియు వాహన యాజమానులు మధ్య జరిగిన ఘర్షణ పెద్ద ఎత్తున ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనలో గిరిజనేతర షాపు యాజమానులు వాహన యాజమానులైన గిరిజనులపై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసినట్టు స్థానిక ప్రజలు ఆరోపించారు. ఈ పరిణామంపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక ప్రజాప్రతినిధులు ం సర్పంచ్, వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో హుకుంపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ కి ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అధికారికంగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ టి. మోహన్ దాస్ మాట్లాడుతూ, "ప్రజాప్రతినిధులమైన మాతో కూడ ఇలాంటి దూషణలు జరిగితే, సామాన్య గిరిజన ప్రజలకు ఎలాంటి అవమానాలు, సమస్యలు ఎదురవుతున్నాయో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. కాబట్టి తప్పనిసరిగా సంబంధిత వ్యక్తులపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి," అని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఆర్ అండ్ బి పరిధిలోని ప్రదేశాల్లో అక్రమంగా నిర్మించిన షాపులే ట్రాఫిక్‌కు ప్రధాన కారణం. వాటిని వెంటనే తొలగించి, రహదారులకు పూర్తి వీలు కల్పించాలి," అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ టి. మోహన్ దాస్, పాతని చందన పాత్రుడు (దుర్గం సూపర్ సర్పంచ్), దూసూరు వెంకట్రావు (మెరక చింత సూపర్ సర్పంచ్), వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఉత్సాహం

**హుకుంపేటలో పాల్గొన్న అరకు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పట్టిబోయిని శంకర్ నాయుడు**

**ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల సమస్యలపై అవగాహన**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా ం హుకుంపేట మండలంలో మంగళవారం నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే అరకు ఇన్‌చార్జి ం ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్ సియ్యారి,దొన్ను దొర ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రాంతీయ స్థాయిలో విజయవంతంగా చేపట్టబడింది.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పట్టిబోయిని శంకర్ నాయుడు పాల్గొని రైతుల సమస్యలు, పంటలు, ప్రభుత్వ పథకాలు, మార్కెట్ సౌకర్యాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గ్రామ ప్రజలకు వివరించారు.

**శంకర్ నాయుడు మాట్లాడుతూ:**

"రైతు ఆదాయం పెరగాలంటే సాంకేతిక పద్ధతులు, సరైన మార్కెట్ సమాచారం, నీటి నిర్వహణ అత్యంత ముఖ్యం. ప్రభుత్వం ఇందుకు అవసరమైన మార్గదర్శకాలు, సబ్సిడీలు, పథకాలను ఇప్పటికే అమలు చేస్తోంది. ప్రతి రైతు వీటిని వినియోగించుకోవాలి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దళాయి లక్ష్మి నారాయణ, యూనిట్ ఇంచార్జి కొర్ర నాగబాబు, గ్రామస్తులు, సచివాలయం సిబంది ఇతరులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా విని, అవసరమైన సూచనలు అందించినట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థినులకు ఆరోగ్య విలువలపై అవగాహన





## బాలికా హైస్కూల్స్‌లో ప్రత్యేక కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు/జి. మాడుగుల, నవంబర్ 25: : కౌమార దశ బాలికల ఆరోగ్యం, పోషకాహారం, విలువలతో కూడిన విద్యపై అవగాహన కల్పించేందుకు ఈ రోజు జిల్లాలోని రెండు బాలికల ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పాడేరు ప్రిన్సిపాల్ డా. డి. హేమలతా దేవి, సహా పలువురు అధికారులు, వైద్య నిపుణులతో కలసి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బంధవీధిలోని జి టి డబల్యూ బాలికల హైస్కూల్‌ను, అనంతరం జి. మాడుగుల గాంధీనగర్ గర్ల్స్ హైస్కూల్‌ను బృందం సందర్శించి విద్యార్థినులకు ఆరోగ్యం, సామాజిక అంశాలపై కీలక అవగాహన కల్పించారు. కౌమార దశ బాలికల ఆరోగ్యం, ముఖ్యంగా రుతుస్రావ పరిశుభ్రత పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్లు సమతుల్యంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం ఎదుగుదలకు, శారీరక దృఢత్వానికి, మంచి ఆలోచనా శక్తికి, చదువుపట్ల ఏకాగ్రతకు దోహదపడుతుందని, రక్తహీనత వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ప్రతీ రోజు కనీసం ఒక గంట వ్యాయామం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి, చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందని అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యానికి, సమాజానికి కలిగే దుష్ప్రభావాల గురించి వివరించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డా. హేమలతా దేవి మాట్లాడుతూ, విద్యార్థినులు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి స్వభావం, కష్టపడి పనిచేయడం, అంకితభావం వంటి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. విద్యార్థినులు తమ భవిష్యత్తు మరియు విద్య పూర్తయ్యే వరకు, కనీసం 25 సంవత్సరాల వరకూ వివాహం చేసుకోకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ శ్రీమతి పరిమళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వివేక వర్ధిని, లెక్చరర్ అప్పారావు, పాఠశాల వార్డెన్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు.

ఆర్ అండ్ ఆర్ కాలనీ డి రావి లంక గ్రామం నుండి ఎం రావిలంక గ్రామం వరకు బైక్ ర్యాలీ.

ఎన్నికల ముందు ఏపీ సీఎం ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి.



**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం,** అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,ఇందుకూరుపేట గ్రామంలో ఏపీ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,ఆదివాసి మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారు బాబు మాట్లాడుతూ... రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించటం పై హర్షం వ్యక్తం చేస్తూ ఏపీ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఆర్ అండ్ ఆర్ కాలనీ డి.రావి లంక గ్రామం నుండి ఎం రావి లంక గ్రామం వరకు శాంతియుత వాతావరణం లో నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే ఏపీ సీఎం ఎన్నికల ముందు ఆదివాసి నిరుద్యోగులకు 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసిలతోనే భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని విజ్ఞప్తి చేయటం జరిగింది.తక్షణమే (టిఎసి) ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ మండల అధ్యక్షుడు చవలం విద్యాసాగర్, సారపు కామేష్,జోడే మురళి,తుర్రం సత్యనారాయణ, మడకం శివ, ఈరేటి దుర్గాప్రసాద్,కంగాల కిరణ్,కోటం అజయ్,కుంజం విష్ణు,కంగల రాజేష్,కుంజం పండు దొర, కుంజం చందు,జనసేన మూర్తి,కంగల గిరి,కుంజం శివ, కోటం వెంకన్న దొర,కుంజం వీరపు దొర,కుంజం బాలు దొర,పందిరి శ్రీనివాసు దొర, జనసేన కారం దుర్గాప్రసాద్, జనసేనా మండల కార్యదర్శి కొమరం దొరబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం

## మెగా జాబ్ మేళా 2025





**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి :** ఈరోజు యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లా యువతలో నిరుద్యోగ సమస్యలను తగ్గించేందుకు, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా 2025" నిర్వహించబడుతోందని. ఈ మేళాలో వివిధ కంపెనీల నుంచి 1000కి పైగా ఉద్యోగావకాశాలు అందుబాటు లోకి రానున్నాయనీ. ఐటీ, టెక్నికల్, పారిశ్రామిక, డెలివరీ, సేల్స్ వంటి విభాగాల్లో ఉద్యోగాలు ఉన్నాయని. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ట్రస్ట్ విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి గౌరవ పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణారావు గారి అలాగే రామగుండం శాసనసభ్యులు రాష్ట్ర మక్కాన్సింగ్ గారి చేతుల మీదుగా జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: గౌ. శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు వాణిజ్య శాఖ మాత్యులు, తెలంగాణ ప్రభుత్వం చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి శాసనసభ్యులు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ రామగుండం శాసనసభ్యులు, కోయ శ్రీహర్ష కలెక్టర్ పెద్దపల్లి జిల్లా ముఖ్య అతిథుల సమక్షంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ భారీ ఉద్యోగ మేళా ఘనంగా ప్రారంభంకానుందని, 1000ం ఉద్యోగావకాశాలను ప్రతి నిరుద్యోగి తప్పకుండా పాల్గొని ఉద్యోగం పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని. ఇది కేవలం జాబ్ మేళా కాదు ప్రతీ యువతియువకుడి జీవితంలో కొత్త ఆశ! అన్నారు. తేదీ: 28-11-2025 (శుక్రవారం)సమయం: ఉదయం 10:00 గంటలకు, వేదిక: బ్రైటన్ స్కిల్స్ ఇన్స్టిట్యూట్, సబ్ రిజిస్టర్ కార్యాలయ భవనం, శాంతినగర్, పెద్దపల్లి 505172, నందు జరుగునని సంప్రదించవలసిన నంబర్లు: 9348006665, 7601045276 తీసుకురావలసిన పత్రాలు: ,విద్యార్హత సర్టిఫికెట్లు,ఆధార్,,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు యాదవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ కొమురయ్య, ట్రస్టీలు సందనవేని రాజేందర్ యాదవ్, ధారబోయిన నరసింహ యాదవ్, సల్వాల సుమలత, బత్తిని లక్ష్మణ యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, కావటి రాజు యాదవ్, ఎలుక కొమురయ్య యాదవ్, గుండబోయిన ఓదెలు యాదవ్. తువ్వ సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్ అన్ని దానాల్లో గొప్పది అన్నదానం



**సామాన్యుడి అస్త్రం జనగామ** కీర్తిశేషులు దామెర లాజరస్ నాలుగో వర్ధంతి సందర్భంగా భార్య దామెర శ్రీలత కుటుంబ సభ్యులు రాబర్ట్ ,రోషన్, దయాన్ షాన్ సిస్టర్ షోరోన్ జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు చికెన్తో మహా అన్నసమర్పణ నిర్వహించి ఘనంగా తమ తండ్రిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన దామర లాజరస్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో సందర్భం వచ్చినప్పుడల్లా సేవా కార్యక్రమాలు చేస్తూ అండగా నిలుస్తున్నారు ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చి జరుపుకోవాలని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజక వర్గస్థాయిలో ఒకే వేదిక ఏర్పాటు చేసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలు యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి ,పండుగ నరేష్,కోయల్ కార్ కిరణ్,బింగి నరసింహులు,వెంపటి అజయ్,ఎండి అఫ్రోజ్ ,కుందారపు బద్రీనాథ్,గునిగంటి నర్సింగరావు,ఎండి యాకూబ్, తుంగ సతీష్ కోల్కొండ శ్రీనివాస్,కోయాడ నాని , తేజ, అజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందకుంట పీహెచ్సీపై జిల్లా వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీ



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందుతో కలిసి ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీలో భాగంగా హాజరు రిజిస్టర్, అవుట్‌పేషెంట్ రిజిస్టర్లు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించారు. ఎన్‌సిడీ క్లినిక్‌లో రక్తపోటుషుగర్ బాధితుల నమోదులు, వారికి అందిస్తున్న మందుల పంపిణీ విధానాన్ని సమీక్షించారు. అవుట్‌పేషెంట్లతో మాట్లాడిన డాక్టర్ వెంకటరమణ, అధిక రక్తపోటు మరియు మధుమేహానికి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను నియమంగా వాడాలని సూచించారు. ఫార్మసీ స్టోర్లలో సీజనల్ వ్యాధుల మందుల నిల్వలను, పిల్లల టీకాల కోసం ఉపయోగించే ఐఎల్‌ఆర్ యొక్క రోజువారీ టెంపరేచర్ నమోదులను కూడా పరిశీలించారు. ఐఇసి బోర్డుపై ప్రదర్శించిన రక్తపోటు, షుగర్ మందుల వివరాలను పరిశీలించిన ఆయన, మహిళల హెల్త్ క్యాంపుల్లో రీస్క్రీనింగ్‌ను 100% పూర్తి చేయాలని ఆదేశించారు. రిఫరల్ కేసులను క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని సూచించారు.ప్రసూతి గది పరిశుభ్రత, అత్యవసర మందుల అందుబాటును తనిఖీ చేసి, సాధ్యమైనంత వరకు సాధారణ డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సిజేరియన్ వల్ల కలిగే సమస్యలను ప్రజలకు వివరించి, పీహెచ్సీ లో నార్మల్ డెలివరీల సంఖ్యను పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మధుకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్


# ఇల్లందకుంటలో ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం:

## కాంగ్రెస్ నేత పెద్ది కుమార్



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలం ఇల్లందకుంట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాలపై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు చీరల పంపిణీ సమయానికి జరుగుతుందని చెప్పారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, విద్యా సహాయం, ఆరోగ్య బీమా, మహిళా శక్తి కాంటీన్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణ సహాయం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాసిరకమని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు నాణ్యతతో, మహిళలు గౌరవంగా ధరించగలిగే విధంగా ఉన్నాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలని మహిళలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాచపల్లి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్, మీస రాజయ్య, మంకు ఐలయ్య, భోగం పృథ్వి, గుండారపు సాయి, గంగారపు మహేష్, పైడిపల్లి దేవేందర్, మారపెల్లి వంశీ, మారపెల్లి సదయ్య, జాక్కు కుమార్, రేణికుంట్ల రవీందర్, కొత్తూరు కుమార్, వీవోఏలు కవిత, శారద, రజిత, రాధిక, సీసీలు మొగిలి, జనార్దన్, శ్రీనివాస్, వీవోవోబిలు షహనాజ్, భవాని, హరిప్రియ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు ప్రణవ్ బాబు




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించాలనే లక్ష్యంతో హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసినట్టు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. మొత్తం 3,952 లబ్ధిదారులకు రూ. 3 కోట్లు 83 లక్షల మేర వడ్డీలేని రుణాల నిధులు విడుదల చేశాం" అని తెలిపారు.


**అలాగే ఆయన అన్నారు:**

"కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా అభివృద్ధికి గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాము. ఇప్పుడు వడ్డీ లేని రుణాల మంజూరు మహిళల ఆర్థిక శ్రేయస్సును మరింతగా బలోపేతం చేస్తుంది" అని చెప్పారు. ఈ నిధుల జారీతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత దృఢపడుతుందని, మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు, స్వయం ఉపాధి అవకాశాలను పెంచుకునేందుకు ఇది తోడ్పడుతుందని ప్రణవ్ బాబు తెలిపారు

# జర్నలిస్టుల నిరాహార దీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట తీవ్ర ఆందోళన





**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** జయశంకర్, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నాలుగు రోజులుగా కొనసాగిస్తున్న రీలే నిరాహార దీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన గండ్ర మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల, కేటాయింపునకు ప్రత్యేకంగా కృషి చేసి, కలెక్టర్ కార్యాలయం సమీపంలోనే స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. అనంతరం గణపురం మండలం మైలారం గ్రామంలో 37 మంది జర్నలిస్టులకు స్థలాలు కేటాయించి, కలెక్టర్ చేతుల మీదుగా పట్టాలు అందజేసిన విషయాన్ని తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలు రద్దు చేయడం అత్యంత అన్యాయం, హేయమైన చర్య అని గండ్ర ఘాటుగా వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు నలుగురు రోజులుగా ఇక్కడ రీలే నిరాహార దీక్ష చేస్తున్నారు. 'స్థలాలు ఇవ్వండిమేము ఇళ్లు కట్టుకుంటాము' అని చెప్పుకుంటూ ఉన్నా, ప్రభుత్వం మాత్రం వినిపించుకోవడం లేదు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , జిల్లా కలెక్టర్ఇక్కడి నుంచే వెళ్లిపోతూ, పక్కనే జరుగుతున్న ఈ నిరాహార దీక్షను పట్టించుకోకపోవడం చాలా బాధాకరం," అని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియా ఫోర్త్ ఎస్టేట్ అని గుర్తుచేస్తూ "సమాజాన్ని నడిపే నాలుగో స్తంభాన్ని ఇబ్బంది పెట్టడం ఏ ప్రభుత్వ ధర్మం కాదు. ప్రజా పరిపాలన అని చెప్పుకుంటూ, జర్నలిస్టులు రోడ్డు మీదికి వచ్చి పరితపిస్తున్నా చూడనట్టుగా ఉండటం లజ్జాస్పదం," అని గండ్ర మండిపడ్డారు. తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఆయనఈ నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమం భూపాలపల్లితో ఆగదని, మండలాలుగ్రామాలు మార్గంగా మొత్తం జిల్లాలకు విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించారు. "ఇళ్ల పట్టాలు వచ్చే వరకు జర్నలిస్టుల న్యాయపోరాటానికి మా పూర్తి మద్దతు ఉంటుంది" అని గండ్ర స్పష్టం చేశారు.

# సైబర్ క్రైమ్ బారినపడి నగదును కోల్పోయిన బాధితుడికి 3,21,000/- రూపాయల రిఫండ్



**సామాన్యుడు అస్త్రం వైరా :** జూలూరుపాడు మండలానికి చెందిన జ్యోతిబసు అనే సైబర్ క్రైమ్ బాధితుడికి సైబర్ నేరంలో అతడు పోగొట్టుకున్న మొత్తం నగదు 3,21,000/- రూపాయల నగదును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు మరియు జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో తిరిగి అతని ఖాతాలో జమ చేయించడం జరిగింది.జ్యోతిబసు అనే ఆటో డ్రైవర్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి గత నెలలో చుంచుపల్లి లోని ఒక పెట్రోల్ బంకు వద్ద పరిచయమై అతని వద్ద నుండి 3,21,000/- రూపాయలను ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా మోసం చేయడం జరిగింది.డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సంప్రదించి ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల అకౌంట్లోని బాధితుని డబ్బును ఫ్రీజ్ చేయించడం జరిగింది.అనంతరం జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో కోర్టు ఉత్తర్వుల ద్వారా బాధితుడికి తన సొమ్మును తిరిగి అతని అకౌంట్లో జమ చేయించారు. గత కొంతకాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైబర్ నేరస్తులు మీసేవ కేంద్రాలు,మినీ ఏటిఎం సెంటర్లు ,పెట్రోల్ బంకులు,వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.సైబర్ నేరగాళ్లు వ్యాపారస్తుల వద్దకు వచ్చి తమకు నగదు అవసరం ఉందని,తమ బంధువులు ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపిస్తారని,ఎంతోకొంత కమీషన్ ఆశ చూపించి వారిని నమ్మించి,ఆన్లైన్లో మరొక సైబర్ నేరస్తుడి ద్వారా డబ్బులు వేయించి,వీరి వద్దనుండి కమీషన్ మినహాయించి నగదును తీసుకొని వెళ్ళిపోతారు.అనంతరం డబ్బులు ఆన్లైన్లో పంపిన వ్యక్తి చేత సైబర్ క్రైమ్ జరిగినట్లుగా ఫిర్యాదు చేస్తారు.దీనివల్ల కమిషన్ తీసుకొని డబ్బులు ఇచ్చిన వారి అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది.అతని అకౌంట్ కి వచ్చిన డబ్బుకు సమానమైన డబ్బు హెూల్డ్ అయ్యి,నిందితులకి వెళ్ళిపోతుంది.అంతేకాకుండా వారి మీద సైబర్ క్రైమ్ రిపోర్ట్ అవుతుంది.కాబట్టి అందరూ ఇటువంటి సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా కొత్త వ్యక్తులు మీ వద్దకు వచ్చి,ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేస్తాము,మాకు నగదు ఇవ్వండి అని సంప్రదిస్తే వాళ్లు కచ్చితంగా సైబర్ నేరస్తులే అయి ఉంటారని గ్రహించాలి.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి రహస్యంగా సమాచారం అందించి సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా చూడాలని కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ తెలిపారు. డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,పార్ట్ టైం జాబ్ వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: డిఎస్పి అబ్దుల్ రెహమాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొంతకాలంగా నమోదవుతున్న డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. వంటి ప్రముఖ ఏజెన్సీల పేరుతో నకిలీ అధికారులు ఆడియో,వీడియో కాల్స్ ద్వారా వారి పేరు మీద లేదా వారి కుటుంబ సభ్యుల పేరు మీద కేసు నమోదయిందని,విచారణ జరుగుతుందని,వారి వివరాలు, బ్యాంక్ అకౌంట్లు,ఫిక్స్ డిపాజిట్ వివరాలు అన్నీ తెలియజేయాలని బెదిరిస్తే ఎవరూ నమ్మవద్దని సూచించారు.స్థానిక పోలీసుల ముందస్తు సమాచారంతో మాత్రమే ఎటువంటి విచారణయినా జరుగుతుందని ప్రజలందరూ గ్రహించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డబ్బును సులభంగా, వేగంగా సంపాదించాలనే అత్యాశతో లేదా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల వలలో పడి వారు చెప్పిన విధంగా నకిలీ కంపెనీలలో ఇన్వెస్ట్మెంట్ చేస్తూ చదువుకున్నవారే పెద్ద మొత్తంలో నగదును నష్టపోతున్నారని తెలిపారు.సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని ,సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,అపరిచిత వ్యక్తులు,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు,మెసేజ్ లకు స్పందించవద్దని ,సైబర్ నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో గాని,జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో గానీ లేదంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# గిరిజన భవన్ అభివృద్ధి పనులకు నూతన దశ ప్రారంభం

ఆధునిక కిచెన్, విశాలమైన డైనింగ్ షెడ్ మరియు సీలింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వాసవి నగర్ నందు గల గిరిజన భవన్ అభివృద్ధి పనులకు 35 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన కిచెన్, విశాలమైన డైనింగ్ షెడ్ మరియు సీలింగ్ నిర్మాణ పనులను ప్రారంభించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ అభివృద్ధి యాత్రలో మరో కీలకమైన మైలురాయి నమోదు అయింది అని అన్నారు. ప్రజల అవసరాలను ముందుంచుకుని, గిరిజన సమాజ అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు నేడు గిరిజన భవన్‌లో అత్యంత అవసరమైన వసతి సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ?35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబడుతున్న క్రింది కీలక నిర్మాణ పనులు ప్రారంభించబడ్డాయి ఆధునిక వంటశాల ) నిర్మాణం విశాలమైన డైనింగ్ షెడ్ నిర్మాణం గిరిజన భవన్ సీలింగ్ పనులు వంటి అత్యవసర వసతులు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయి. గిరిజన భవన్ ఒక గిరిజన సమాజానికి కేంద్రబిందువుగా, సమావేశాలు, శిక్షణలు, సామాజిక కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ప్రధాన కేంద్రంగా ఉన్న నేపథ్యంలో, ఈ వసతుల విస్తరణ ప్రజలకు గొప్ప ఉపశమనం కలిగించనుందనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది అని తెలియపరచిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఇఓ నాగ జ్యోతి, ఐటిడిఏ ఏఈ ప్రసాద్, కాటబోయిన నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ మండల అధ్యక్షుడు సోడె రవికుమార్ దొర, పూణెం రమేష్, జోగ సురేందర్ ప్రసాద్, గనిబోయిన ముత్తయ్య, మండారి కృష్ణ, సింగం రవిబాబు, పోలిబోయిన అచ్చయ్య, రామయ్య, ఆదివాసి నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హన్మకొండ జిల్లా,కమలాపూర్ మండలం లోని శనిగరం, కమలాపూర్, వంగపల్లి, ఉప్పల్, మర్రిపల్లి గూడెం గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఆడబిడ్డలు సగర్వంగా ధరించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న ఈ చీరలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఝాన్సీ రాణి రవీందర్, మాట్లాడుతూ, "తెలంగాణ ఆడబిడ్డలందరికీ పెద్దన్నగా భరోసా ఇస్తూ, మహిళలను దృష్టిలో పెట్టుకొని పథకాలు ప్రవేశపెడుతున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజమైన మహిళా పక్షపాతి" అని తెలిపారు.ప్రతి పథకంలో మహిళలకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర మహిళల ఆశీర్వాదంతో ముందుకు సాగాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలు వెన్నుదన్నుగా నిలవాలని ఆమె సోదరీమణులను కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ లు మాట్ల రమేష్, తడక శ్రీకాంత్, గుండపు చరణ్ పటేల్, పోడేటి బిక్షపతి, శ్రీకాంత్, నిగ్గుల లింగయ్య, గట్టు శ్రీధర్ గౌడ్, పుల్ల శోభన్, శనిగరపు రమేష్, కొండ రమేష్, మారేపల్లి సత్యపాల్, నాగరాజ్, ఆంకార్ అశోక్, కొండ తిరుపతి, వైనాల సాంబయ్య, గంధసిరి బిక్షపతి, చిలువేరు రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తనుగులలో చెక్ డ్యామ్ పేల్చివేత ఇసుక మాఫియా దౌర్జన్యం

రూ.24 కోట్ల ప్రాజెక్టును ధ్వంసం అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో మానెరు వాగుపై ప్రజల అవసరాల కోసం నిర్మించిన రూ.24 కోట్ల చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా పేల్చివేయడంతో గ్రామస్తుల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. స్థానికుల ఫిర్యాదులను పట్టించుకోకపోవడంతో అధికారులుపోలీసుల నిర్లక్ష్యంపై రైతులు మండిపడుతున్నారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు పలు మండలాల నుండి భారీగా చేరుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు చెక్‌డ్యామ్‌ను సందర్శించారు. నాయకులు మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నేతల అండతో ఇసుక మాఫియా బీభత్సం సృష్టిస్తోంది రేవంత్ రెడ్డి పాలనలో మాఫియా మరింత ఆగ్రహంగా మారిందిఅని వ్యాఖ్యానించారు

## నూతన జిల్లా జిల్లా అధ్యక్షులుని సన్మానించిన వైరా ఎమ్మెల్యే




**సామాన్యుడు అస్త్రం వైరా :** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రామదాసు నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా డిసిసి అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీ నూతి సత్యనారాయణని ఈ రోజు వైరా క్యాంప్ ఆఫీసులో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, ఒబిసి సెల్ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు అనిల్ నాయక్, మెంతుల కృష్ణ ,తదితరులు నాయకులు పాల్గొన్నారు

## అనంతారం గ్రామంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ



**సామాన్యుడు అస్త్రం వైరా :** తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ.. ముఖ్యంగా ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది.జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల కు ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ దీపిక రేపాల లక్ష్మి మాట్లాడుతూ అనంతారం గ్రామంలో మొదటి దఫగా డ్వాక్రా సంఘాలలో 21 గ్రూపులకు గాను 210 మందికి మహిళా సభ్యురాలులకు ఇందిర మహిళా శక్తి చీరలు పంచుతున్నామని తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో కొంతమంది మహిళలు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకే చీరలు ఇస్తుండటం వలన.. రేషన్ కార్డు ఉన్నప్పటికీ కొందరు అర్హులకు అందక గందరగోళం నెలకొంది. పంపిణీ పారదర్శకంగా జరగాలని మహిళలు కోరుతున్నారు.



## సింగర్‌గా మారేందుకు నవీన్ పొలిశెట్టి ఇబ్బందులు..

## అనగనగా ఒక రాజు ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు  మారి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2026 జనవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంతో నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారబోతున్నాడని తెలిసిందే. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ వచ్చేసింది. నవీన్ పొలిశెట్టి పాడిన భీమవరం బల్మా పాటను నవంబర్ 27న లాంచ్ చేయనున్నట్టు షేర్ చేశారు మేకర్స్. పండగకు స్టెప్పులు వేయడానికి రెడీగా ఉండండి.. అంటూ ప్లేబ్యాక్ సింగర్ కావడానికి నవీన్ పొలిశెట్టి పడుతున్న కష్టాలను చూపిస్తూ ఫన్నీగా కట్ చేసిన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్ల ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.



## ఆంధ్ర కింగ్ తాలూకా.. వామ్మో రన్ టైమ్ చాలా ఎక్కువే..!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, భాగ్యశ్రీ హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ ఈ సినిమాకు మహేశ్ బాబు.పి దర్శకత్వం వహించారు. ఓ సినిమా హీరో అభిమాని జీవితం ఆధారంగా చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది సెన్సార్ బోర్డ్. ఈ మూవీ రన్ టైమ్ రెండు గంటల 40 నిమిషాలుగా(యాడ్స్, టైటిల్స్‌తో సహా) ఉండనుంది. కాగా.. ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో హీరో అభిమాని పాత్రలో రామ్ కనిపించనున్నారు.

## ప్రేక్షకులకు మనసైతే కనక వర్షమే



రాజు వెడ్స్ రాంబాయిలో ఒక పాటుంది. నీ మీద నాకు మనసాయెనే అంటూ హీరోయిన్ ని ఉద్దేశించి హీరో పాడతాడు. ఇది ఇప్పుడీ సినిమా ఫలితానికి కూడా సరిగ్గా అన్వయించుకోవచ్చు. పెద్దగా అంచనాలు లేకుండా తక్కువ హైప్ తో రిలీజైన ఈ మూవీ కేవలం మూడు రోజులకే ఏడు కోట్ల గ్రాస్ దాటేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. మొదటిరోజు కన్నా శని ఆదివారాల కలెక్షన్లు ఎక్కువగా ఉండటం ఊహించని పరిణామం. తొమ్మిదికి పైగా సినిమాలతో పోటీ ఉన్నప్పటికీ రాంబాయి రాజుల ప్రేమకథ ఇంతగా ఆడియన్స్ కి కనెక్ట్ కావడం చూస్తే ప్రేక్షకులకు మనసైతే కనకవర్షం ఖాయమే అని అర్థం చేసుకోవచ్చు.

# భారత ఓపెనర్లు మళ్లీ విఫలం

స్పోర్ట్స్

గువాహటి టెస్టులో సమిష్టి వైఫల్యంతో భారత జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా ఉంది. విజయంపై ఆశలు ఆవిరైన వేళ.. కనీసం డ్రా కూడా అసాధ్యం అనిపిస్తోంది. మన బ్యాటర్లు కుప్పకూలిన చోట.. దక్షిణాఫ్రికా భారీ స్కోర్ చేసి మ్యాచ్‌పై పట్టుబిగించింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా బాధ్యతగా ఆడాల్సిన ఓపెనర్లు 21 పరుగులకే పెవిలియన్ చేరారు. దాంతో.. నాలుగో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా27 పరుగులు చేసింది. ఇంకా విజయానికి 522 పరుగులు కావాలి. ఎనిమిది వికెట్లు ఉన్నా.. సిరీస్ సమం చేయాలంటే సఫారీ బౌలర్లను కాచుకొని రోజంతా నిలబడడం గగనమే.

సిరీస్‌లో వెనకబడిన భారత జట్టు గువాహటిలోనూ అదే తడబాటు కొనసాగిస్తోంది. మ్యాచ్‌పై పట్టు సాధించే అవకాశాల్ని సృష్టించుకోలేకపోయింది. నాలుగో రోజు దక్షిణాఫ్రికా బ్యాటర్లకు కళ్లెం వేయలేక భారీ స్కోర్ సమర్పించుకుంది. సఫారీ టీమ్ రెండో ఇన్నింగ్స్‌ను 260/5 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం 549 లక్ష్యంతో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియాకు మార్కో జాన్సెన్ షాకిస్తూ.. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(13)ను పెవిలియన్ పంపాడు. కాసేపటికే నాలుగు పరుగుల తేడాతో కేఎల్ రాహుల్(6)ను హార్మర్‌ను బౌల్డ్ చేశాడు. అనంతరం.. నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(4 నాటౌట్).. సాయి సుదర్శన్ (2 నాటౌట్) వికెట్ కాచుకున్నారు. దాంతో, నాలుగో రోజు ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. సిరీస్ సమం చేయాలంటే ఐదో రోజు మిడిలార్డర్ బ్యాటర్లు గొప్పగా పోరాడాల్సి ఉంది. అలా కాదని మళ్లీ చేతులెత్తేశారంటే సఫారీ జట్టు క్లీన్‌స్వీప్ చేయడం పక్కా.



### స్టబ్స్, జోర్జి దూకడు

తొలి రెండు రోజు నుంచి ఆధిపత్యం చెలాయించిన దక్షిణాఫ్రికా గువాహటి టెస్టులో డ్రైవింగ్ సీట్లో ఉంది. రోడ్డులాంటి ట్రాక్ మీద భారత బౌలర్లు ప్రభావం చూపలేకపోవడంతో ట్రిస్టన్ స్టబ్స్(94), టోనీ డీజోర్జి(49)లు సఫారీలకు భారీ ఆధిక్యం అందించారు. మార్కో జాన్సెన్(6-48) చెలరేగడంతో టీమిండియాను 201కే ఆలౌట్ చేసిన.. పర్యాటక జట్టు నాలుగో రోజూ అదరగొట్టింది. ఓవర్ నైట్ స్కోర్‌తో ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లను తొలి సెషన్లోనే రవీంద్ర జడేజా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ తెంబా బవుమా(3)ను సుందర్ వెనక్కి పంపాడు. దాంతో.. ప్రత్యర్థిని రెండో సెషన్‌లోపే చుట్టేస్తారనిపించింది. కానీ.. ట్రిస్టన్ స్టబ్స్(94), డిజోర్జి(49)లు క్రీజులో పతనాన్ని అడ్డుకొని స్కోర్‌బోర్డును ఉరికించారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరూ సెంచరీ భాగస్వామ్యంతో సఫారీల ఆధిక్యాన్ని 450 దాటించారు. రెండో సెషన్ తర్వాత దూకుడు పెంచిన స్టబ్స్ సెంచరీ కోసం యత్నించి జడ్డూ ఓవర్లో బౌల్డయ్యాడు. 260 వద్ద అతడి వికెట్ పడిన వెంటనే బవుమా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు.

## గెలుపు జోష్‌లో ఉన్న ఆసీస్‌కు అదిరిపోయే శుభవార్తలు

స్వదేశంలో ఇంగ్లండ్‌తో ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో మొదలుపెట్టింది. పెర్త్ వేదికగా తొలి టెస్టులో ఎనిమిది వికెట్ల తేడాతో జయభేరి మోగించి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇక ఇరుజట్ల మధ్య డిసెంబరు 4- 8 వరకు రెండో టెస్టుకు ముహూర్తం ఖరారైన విషయం తెలిసిందే.

### ఆ ఇద్దరు వచ్చేస్తున్నారా!

బ్రిస్బేన్‌లోని గాబా మైదానంలో ఈ డే- నైట్ మ్యాచ్ జరుగనుంది. ఈ పింక్ బాల్ టెస్టు కు ముందు ఆస్ట్రేలియాకు అదిరిపోయే శుభవార్తలు అందాయి. కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చేందుకు సిద్ధమయ్యారు. కాగా తొడ కండరాల గాయంతో హాజిల్‌వుడ్ ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. మరోవైపు.. ప్యాట్ కమిన్స్ ఫిట్‌నెస్ సమస్యల వల్ల చాన్నాళ్లుగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అయితే, హాజిల్‌వుడ్ సిడ్నీలోని క్రికెట్ సెంట్రల్‌లో బాల్‌తో ప్రాక్టీస్ మొదలుపెట్టినట్లు



సమాచారం. కమిన్స్ కూడా పింక్ బాల్‌తో నెట్స్‌లో శ్రమిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం గురించి ఆస్ట్రేలియా హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ మాట్లాడుతూ..

### పూర్తి స్థాయిలో కోలుకుంటేనే

“యాషెస్ సిరీస్‌లో ఏదో ఒక దశలో హాజిల్‌వుడ్ అందుబాటులోకి వస్తాడని మాకు తెలుసు. అయితే, ఇంకాస్త ముందుగానే అతడు జట్టుతో చేరేందుకు సిద్ధమయ్యాడు. ఇక కమిన్స్ రిహాబిలిటేషన్ దాదాపుగా పూర్తై పోయింది. తన బౌలింగ్‌లో వేగం కనిపిస్తోంది. అతడు సానుకూలంగా ముందుకు సాగుతున్నాడు. అయితే, కమిన్స్‌ను మ్యాచ్ ఆడే విషయంలో తొందరపెట్టలేము. అతడు పూర్తి స్థాయిలో కోలుకుంటేనే రంగంలోకి దిగుతాడు” అని మెక్‌డొనాల్డ్ తెలిపాడు. కాగా యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా- ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టులకు జరుగనున్నాయి. కమిన్స్ గైర్హాజరీలో స్టీవెన్ స్మిత్ ఆసీస్ సారథిగా వ్యవహరిస్తున్నాడు.

## లక్నో కోచ్‌గా టీ20 స్పెషలిస్ట్..

## ఈసారైనా కలల ట్రోఫీ దక్కేనా..!



ఐపీఎల్ కొత్త సీజన్ ముందే లక్నో సూపర్ జెయింట్స్  తమ కోచింగ్ బలాన్ని పెంచుకుంటోంది. ఇప్పటికే కేన్ విలియమ్సన్‌కు వ్యూహాత్మక సలహాదారుగా, టామ్ మూడీ కి ‘గ్లోబల్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్’గా కీలక బాధ్యతలు అప్పగించిన లక్నో.. తాజాగా స్పిన్ బౌలింగ్ కోచ్‌ను నియమించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ కోచ్‌గా అద్భుత ఫలితాలు సాధించిన కార్ల్ క్రొవేను తమ గూటికి తెచ్చుకుంది సంజీవ్ గొయెంకా టీమ్. నాలుగు సీజన్లుగా కప్ కోసం నిరీక్షిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంటోంది. ఈసారి ఎలాగైనా ఐపీఎల్ విజేతగా నిలవాలనే లక్ష్యంతో దిగ్గజాలకు కీలక పదవులు కట్టబెట్టిన లక్నో ఈసారి టీ20 స్పిన్ స్పెషలిస్ట్‌ను తీసుకుంది. ఇంగ్లండ్ వెటరన్ అయిన కార్ల్ క్రొవేను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది ఫ్రాంచైజీ. ఈ విషయాన్ని తమ అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్నర్లకు శిక్షణ ఇచ్చిన క్రొవేకు.. బిగ్‌బాష్ లీగ్‌లో, గ్లోబల్ టీ20లోనూ పనిచేసిన అనుభవముంది. అయితే.. 50 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన క్రొవే ఇంగ్లండ్ జాతీయ జట్టుకు మాత్రం ఒక్కమ్యాచ్ కూడా ఆడలేదు. క్రొవే కోచింగ్ స్టయిల్ కాస్త విభిన్నంగా ఉంటుంది. నెట్స్‌లో అతడు వే ఒక్కోసారి బౌలర్లను ఉద్దేశపూర్వకంగానే చెత్త బంతులు వేయమం టాడు. ఒత్తిడిలో ఈ బ్యాడ్ బాల్ ఫార్ములా గొప్పగా పనిచేస్తుందంటాడు క్రొవే. అందుకు.. కోల్‌కతా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కొన్నిసార్లు కావాలనే వైడ్స్ వేస్తుంటాడు. ఆ తర్వాత సరైన బంతితో అతడు బ్యాటర్లను ఔట్ చేయడం చూశాం. ఐపీఎల్‌లో 2022లో అరంగేట్రం చేసిన లక్నో సూపర్ జెయింట్స్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తోంది. వరుసగా రెండుసీజన్లు ప్లే ఆఫ్స్ చేరిన ఎల్ఎస్‌జీ.. 17, 18వ సీజన్లలో నాకౌట్ దశకు ముందే టోర్నీ నుంచి నిష్క్రమించింది. పద్దెనిమిదో సీజన్ వేలంలో రూ. 27 కోట్ల రికార్డు ధరతో రిషభ్ పంత్‌ను కొనుగోలు చేసిన లక్నో.. అశించిన ఫలితాన్ని మాత్రం చూడలేదు. పంత్ సారథ్యంలోని ఆ జట్టు మొదట విజయాలతో అదరగొట్టింది. కానీ, చివరకు ఆరు విజయాలతో ప్లే ఆఫ్స్ చేరలేదు. డిసెంబర్ 16న అబుధాబీలో మినీ వేలం కోసం ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. లక్నో రీటైన్డ్ ప్లేయర్లు %-% రిషభ్ పంత్, మర్క్‌రమ్, హిమ్మత్, అర్జున్ టెండూల్కర్, షమీ (ట్రేడ్ డీల్), ఆయుశ్ బదొని,మిచెల్ మార్ష్, అబ్దుల్ సమద్, షాబాద్, అర్షిన్, అవేశ్, సిద్ధార్థ్, దిగ్వేజ్, ప్రిన్స్, మయాంక్ , మొహ్సిన్. లక్నో విడుదల చేసిన ప్లేయర్లు - రవి బిష్ణోయ్, డేవిడ్ మిల్లర్, ఆకాశ్ దీప్, షమర్ జోసెఫ్, ఆర్యన్ జుయల్, హంగర్కేకర్, యువరాజ్ చౌదరీ. పంతొమ్మిదో సీజన్ కోసం పది జట్లు 173 మందిని అట్టిపెట్టుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లున్నారు. ఇటీవలే ట్రేడ్ పద్ధతిలో సన్‌రైజర్స్ నుంచి రూ.10 కోట్లకు సీనియర్ పేసర్ షమీని దక్కించుకున్న లక్నో.. ముంబై ఇండియన్స్‌కు శార్దూల్ ఠాకూర్‌ను అమ్మేసింది. ఆ ఫ్రాంచైజీ నుంచి అర్జున్ టెండూల్కర్‌ను రూ.30 లక్షలకు తీసుకుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.